భక్తి శృంగార వేదాంత విషయకములయిన కీర్తనలిందు గలవు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1858 రున జూచునది.

No. 2509. కీర్తనలు.

KĪRTANALU.

Substance, palm-leaf. Size, $10\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 11. Lines, 5 and 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not good.

Incomplete.

This contains lullaby addressed to God Sri Rāma and other Gods.

Beginning :

లాలి మాధవుడ లాలీ గోవింద
లాలి అచ్యుతుడ లాలీ
లాలి కేశవుడ లాలీ హరిహరీ
రామ రఘురామ లాలీ.

మాణిక్య స్తంభములనూ అమరినవి
అణిము త్తెపు చేరులూ
నాణెముగ క్రీడించినా, కుందనపు
రాణులూ చేరుయ్యాలా

ఊంగుమని యింతులూచా, పాడుమని
పరమభాగవతులెల్లా
ఆడుమని రంభలాడా—ఉయ్యాల
లూగు శ్రీరంగశాయీ.

చదువులటు ముచ్చిలించీ—సోమకుడు
జలధిలోపల డాగినా
వెదకుటకు మచ్చమైనా—పరమాత్మ
నుదతులూ చేరుయ్యాలా.

సురలు నసురలు మందరా—గిరితరచి
తరచి మథనము చేయఁగా
గిరికింద తా కూర్మమై—వెలసినా
సరసుబాడిరి వుయ్యాలా !

End :

ఓ రామ నిను నమ్ముకున్నవాడను—నిను నమ్ముకున్నవాడ
నన్నారులవేడనియ్యక మన్ననచేసి పాలింపవే.
సతతము నను రక్షించే చతురత నీకున్నపుడు, మతిచలించనేటికే
సతతము శ్రీ భద్రాద్రిస్వామి శ్రీరామదాసపతివై నన్నవధరించవే ॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములులేవు. శ్రీరాముని మీఁదను, ఇతర దైవముల మీఁదను లాలి పాటలు, స్తుతి కీర్తములునిందుఁగలవు.

No. 2510. కీర్తనలు.

KĪRTANALU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 2. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not good.

Begins on fol. 1-*a* of the manuscript described under D. No. 1573.

Incomplete.

Songs in praise of God Rāma in mixed Telugu and Hindusthani language.

Beginning :

యాదకరనా అవ్వాఁల్లాకు, సూర్మహమ్మద
సల్లుల్లాకు, అర్దం ఆశఖశాహిదుల్లాకు,
వో సైలీ సమజకర చలనాజీ, సమజమేకు
చతర సధరనా, యాదనూరకే తబఖభరనా
సమజకర కరసమజరకనా, సమజకర చెలనాజీ
దిల్ హైదరియామర్ హైమండల, హౌజకాసరసో
బిభరియా, అరజకరతేక బినసరియా॥ వో సైలీ॥
నికల ఆయా నూరేజోతే కమల ఖిఁఖిలధ
లింగె మోతీమే సబాయిాదిలోం నే హితి॥ వో॥

* * * *

End :

రామాతీర్తాది పలుకులో దీపా। కలికీ, అవు
తారమూ తురుకాయేభూపా। నిన్ను
బోలో కమీనేనునో పీర్మహం మావ సైనో
కేసేందమే నిజనుదికానా। నిన్ను నమ్మితి, కెంకర
రహేనా నిన్నునమ్మితి, రామయ్యరామా మమ్మూ
మీరింతశాయజెల్లునా? ... ...

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంతే మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు. తురకము, తెలుఁగు కలసిన రామస్తుత్యాత్మకమగు కీర్తనలిందున్నవి.

No. 2511. కీర్తనలు.

KĪRTANALU.

Substance, palm-leaf. **Size,** 10 × 1¼ inches. **Pages,** 256. **Lines,** 6 on a page. **Character,** Telugu. **Condition,** fair. **Appearance,** old. **Mode of writing,** not good.

Complete.

Contains miscellaneous songs written by different authors bearing on Bhakti (devotion) Srngāra (erotics) and Vēdānta (Philosophy).

Beginning :

పాలింగ నీవుయాల పల్కవూ మహేశ్వరా
చాలనిన్నే గొల్చితి చరణసేవ చేసితి

* * * *

ఇతడే రామస్వామీ, మా కిక భాగ్యము కొదవేమీ।
సతతము శరణాగత సంరక్షణ వ్రతముగ
బూనిన యతికుల పతినుతు, డితడేరామస్వామీ
మా కిక భాగ్యము కొదవేమీ,
కోరిన కోరిక లిచ్చూ మా కులదైవముగావచ్చూ,
నేరుపు నేరము లెంచక కరుణా, సారము
జనుల కపారముచేసిన ఇతడే రామస్వామీ.

End :

దయాంకురు కామాక్షి – అయిభవభిన్నే
మయి దయాంకురు కామాక్షి ! దయాకటాక్షి
అయి విశాలాక్షి ! అతులిత మీనాక్షి, మయి
సుమసుకుమారే, సులలిత హారే, సురనుత
గుణవారే, మయి—
నయగుణశీలే నగాధిపబాలే నతజన పరిపాలే—మయి
త్రిభువనగేయే త్రియంబకజాయే, త్రిభువన మయిమాయే మయి
ఘనకచభారే, ఘటస్తనభారే కరధృత కహ్లారే, మయి
దరసమకంఠే, ఆరాధితోత్కంఠే, సోదర వైకుంఠే, మయి

(వి-వి.)

సమగ్రము. వ్రాత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు అనేకులు రచియించినవి అనేకవిధములయినవియునగు శృంగార వేదాంత భక్తిస్తుత్యాత్మక కీర్తనములు కలవు.

No. 2512. కీర్తనలు.

KĪRTANALU.

Substance, palm-leaf. **Size,** 14⅛ × 1⅜ inches. **Pages,** 7. **Lines,** 6 on a page. **Character,** Telugu. **Condition,** injured. **Appearance,** old. **Mode of writing,** fair.

Incomplete.

Contains songs bearing on Saivism.

Beginning :

అనాహతంబునను రెండార్లు హృదయంబునకౌ
చెనసి వాయువునందు స్పర్శనమును
ఎనసిత్వక్కున భోగమిపుడు చరలింగమునకు
తనర వర్షించు నుత్తమయోగికి -జయ-
... ... కంఠమునందు
వశమైన గగనమున వరశబ్దము
ససివోన వీనుల ప్రసాదలింగమునకు
యశముతో నర్పించు యతియోగికి -జయ ?

End :

మంగళము. రూపు నెమ్మది యిష్టలింగము...
రుచి ప్రాణలింగమునకూ | మంగళము తృప్తి
నెమ్మది భావలింగమునకు ప్యాంగికైవడి
త్రివిధ లింగములకు -జయ-

(వి.వి.)—

అసమగ్రము. వ్రాంతమంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములుగలవు.
శైవ విషయకకీర్తనము లిందుగలవు.

No. 2513. కీర్తనలు.

KĪRTANALU.

Substance, palm-leaf. Size, 17¼ × 1⅜ inches. Pages, 36. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair.

Incomplete.

This contains songs in praise of God Sri Rāma, Śiva and Ambika.

Beginning :

యశ్శివో నామరూపాభ్యాం యాదేవీ సర్వమంగళా |
తయోస్సం స్మరణాత్పుంసాం సర్వతో జయమంగళమ్॥

* * * *

పెద్దవేల్పులకు బుద్ధి కలుగజేయు విద్యాలగుగువా |
వద్ద పార్వతికి ముద్దుజూపు శివుని పెద్ద కొడుకు
గుణపాలునకూ మ్రొక్కెదా మ్రొక్కెదా॥

* * * *

అంబావో భ్రమరాంబావో తుంబురు
నారదమును లెత్తి పాడేరు—అంబవో

చెలగుచు నవకోటి సిద్ధులుపాడేరు—అంబనో
శ్రీశైల భ్రమరాంబ శివుని పట్టపుదేవి

* * * *

End :

నవ్వూచున్నాడయ్యాయముడూ, నారా
యణునిస్మరణా మరచీ కొవ్వుచేత తిరిగే
కామక్రోధాతురుల నరుల జూచి—నవ్వు
చున్నాడయ్యాయముడు.
విప్రజన్మమెత్తి తగిన వేదోక్త కర్మము
గాంచి అప్రతిష్ఠవచ్చె నిష్ఠలాచరించే భ్రష్ఠుల
జూచి—నవ్వుచున్నాడయ్యా
స్నానము చన్నీళ్లజేసి మైనిండా విభూతిబూసి
మానవతులవలచే మదన ధ్యాన సంపన్నుల జూచి ॥
నవ్వుచున్నాడయ్యాయముడు—
మెడనిండా రుద్రాక్షలు వేసి జడలుదాల్చి
పరులధనము వెడలక్రియలనం పొందించి
చెడుగుల నడకలు చూచి—నవ్వుచున్నాడయ్యా—
పెండ్లాము బిడ్డలకొఱకు కుళ్లికిలించి తిరప
మెత్తి వీళ్లగతి యేమని కడగండ్లబడే
వాళ్లు......

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతమంచిదిగాదు. తప్పులుగలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

శ్రీరాముని మీఁద శివునిమీఁద అంబికమీఁద పెక్కుపాటలు, నీతి విషయమునఁ గొన్నిపాటలు నిందుగలవు.

No. 2514. కీర్తనలు.

KĪRTANALU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 42. Lines, 5 and 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 28-*a* of the manuscipt described under D. No. 2024.

Incomplete.

Contains songs on Śiva and Śaivism by different writers.

Beginning :

ఓన్నమశ్శివాయయనవే ఓ చిత్తమా
ఓన్నమశ్శివాయ యాని ధ్యానాము చేసినంతామ
హైబాన్నతముగా ముక్తిబొందావే ఓ చిత్తమా॥ఓం॥

* * * *

End :

సర్వయోగ శాస్త్రముల సాక్షి దెలియరా ।
ఆత్మ, నిర్వికల్ప నిశ్శబ్దాని నీలోగానరా ।
నిర్వికార నిర్మలూని నిత్యమనరా – మనకు ।
నిర్వాయా గురు వీరేశ్వరుడే నిజదైవమనరా !
శివాయనరా, ఓం నమశ్శివాయనరా, ఆ ।
భావాతీతుడైన గురుని భజనశాయరా !

(వి-వి.)—

అసమగ్రము. ప్రాఁతమునుచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు. **శివస్తుతి,** శైవ వేదాంత విషయకములగు కీర్తన లిందుగలవు. అవి వేఱువేఱు రచయితలవి. ఇందలి గ్రంథాంతరములను డి. నెం 2024 రున జూచునది.

No. 2515. కీర్తనలు.

KĪRTANALU.

Substance, palm-leaf. Size, $14\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 128. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 1-*a* of the Ms. described under D. No. 1398.

Complete.

Contains songs from Adhyātmarāmāyaṇa and songs of Rāmadāsa, etc.

Beginning :

"కాంభోజిరాగం-త్రిపుట తాళం."

పాహిమాం శ్రీరామాయంటే పలుకవైతివి ॥
-నీ-న్నేహా మెట్టిదని చెప్పనో హెబాహెబా
హెబా హెబా హెబా హెబా హెబా ॥
ఇబ్బందినొంది యొకకరి బొబ్బబెట్టినంతలోనే
గొబ్బునగాచితివనీ జబ్బుశాయకా,
నిబ్బరముగా నేనెంతో కబ్బామిచ్చి వేడుకొన్న
తబ్బిబ్బుసేయకు రామ ! అబ్బ బ్బ బ్బ బ్బ
బ్బ బ్బ బ్బ—పాహిమాం॥
సన్నుతించువారినెల్ల మున్నుదయతో జూచి
పన్నగ నేలితివని విన్నవించితి, నావిన్నపము
నీ కెంతో కన్నెడ చేసేవనీ నిన్నటికి
నమ్మరామ రన్న న్న న్న న్న న్న న్న॥ పాహిమాం॥
సయ్యనా భద్రాద్రిస్థాన నివాసుడే దిక్కని
వెయ్యారు విధముల నుతిచెయ్య సాగితే
నెయ్యాడ శ్రీరామదాసు కుయ్యాలించి ప్రోచేవో నీ
వయ్యారము చూడదోచదయ్యా
య్యా య్యా య్యా య్యా య్యా య్యా

End :

వెతుకులాడనేల తత్త్వము హితవు
తెలిసినపుడు

*　　*　　*　　*

నదులకేగనేల నరగురు నండజేరినపుడు
పొదలుచు సద్గురు పదములు బొందితె
కదలని బ్రహ్మం కన్నులజూచుచు॥ వెతుకులాడనేల॥
వాదులాడనేల జగన్నివాసు దెలసినపుడు
కాదని మమతలు ఖండింపుచుదా
వేదార్థంబుల విధము దెలపుచు॥
వెతుకులాడనేల తత్త్వము హితవుతెలిశినపుడు॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతతిన్ననిదిగాదు. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతనులుగలవు. రామదాసు కీర్తనలు, అధ్యాత్మ రామాయణ కీర్తనలు, మొదలగునవి యిందుగలవు. ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1398 రున జూచునది.

No. 2516. కుమారరాముని కథ.

KUMĀRARĀMUNIKATHA.

Substance, paper. Size, $12\frac{3}{8} \times 8\frac{1}{2}$ inches. Pages, 149. Lines, 22 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, very good.

Begins on fol. 122-*a* of the MS. described under D. No. 697.

Complete.

Written in the form of a popular ballad, in colloquial Telugu. the work under notice gives an account of Kumāra Rāma, son of Virakumbhini (Vira Kampîlîrāya) who was the king of Vasavalli (Hosamale) and his battle with Asanalli Khan, king of Delhi, in which Kumārarāma died, overpowered by his enemies. The name of the author is not known.

Beginning :

ఇది కథ యిదిమార్గ మినుపింతు వినుడీ,
వోపురజనులార పుణ్యాత్ములార,
అది యట్ల కథయనగ అనగ వినుపింతు, ఆ యంటి

విరుపాక్షి ఆనెగొంది భూమి కెంపిళి గంగావతనియేటి గ్రామదేవతాయు వీరకుంభిణిరాజు విక్రమార్కుడట, అతనికి నిజరాణి ఆలికులవేణి, ఉత్తరకాంబోది యన్నదే వసవల్లి దుర్గము, ఆవసవల్లి యేలేవారు యెవరంటె, రాజు వీరకుంభిణి మహారాజు ఆ రాజుకు యిల్లాలు అది (8) యాలదేవి, పుట్టి పన్నెండు పెరిగి పన్నెండు పన్నెండు పన్నెండు యిరువైనాలుగు యేండ్లువెళ్ళను నగర సంతానంలేక నొయ్యారానినోములు పట్టరాని వ్రతాలు అకల్లాపత్రిగా నోమెను॥

*　　*　　*　　*

స్వామీ ప్రత్యక్షమైనాడు॥ తంధన్నా తానే॥

* * * *

చిన్న వాడికినీవేమి
కొమారరామయ్యా
పేరుబెట్టా మర్నాడు
నీవక్కా బాలాకు
కత్తి దెబ్బా తగలదుగా
తుపాకిదెబ్బను చావదుగా
అట్లానీకూయిచ్చానూ ॥తంధన్నా తాని॥

* * * *

......మరి దాదిసంగ
(ఇదే నీలవేణి-రాణికిc బుట్టినింటి బారరణమిచ్చినదాసి)

కొమారుణ్ణి యేమని పిలువనయ్యా మహాప్రభో పండున పుట్టిందె తొలక, తొలకను పుట్టిందె పండు, విచారించగా రెండు వకటిగానే వున్నది దాదిసంగ కొమారుడు పోలిక రాముడు అని పిలువ మన్నారు.... ....

End :

స్వామి పూలా రథము పంపెనూ

* * * *

బొందితో కైలాసం
వారిని తీసుకవెళ్లిరి
పాచ్చాపులేచూచిరీ
యింతవారలని యెరుగాము
యెరక్కా మేమూ పొడిచితిమి
కుల్లాయిలు తీసీరీ
వంగిసలాములు చేసీరీ
వీరాఘుంభిణిరాజూను
తముదురు కేపిలిపించి
కొమాళ్లువెళ్లినసంగాతి
రాజుకు తెలియచేసీకి
రాజు దుఃఖాపడగాను
ఝుడియూకూ వోరాజా
వసపల్లీ భూమూలూ
నీకు జాగీరుగ యిచ్చాపూ
నీవేలుకోమన్నారు

* * * *

సుఖోసాయంగ మహారాజా
రాజ్యమేలుతూ వున్నాడు

Colophon :

కొమ్మ్రారామయ్యకథ విన్నవారికి అనేక సౌభాగ్యములు పొందుదురు?

(వి-వి.)—

సమగ్రము. వ్రాత చక్కనిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఆనెగొందికి సమీపముననుండు వసవల్లి దుర్గమునకు రాజైన వీరకుంభిణియను రాజు కొడుకు కుమార రాముడనువాడు శత్రురాజులను యుద్ధమున నోడించి తుదకు డిల్లీపాదుషాయగు అసనల్లి ఖానునితో యుద్ధముచేసి తురుష్క బలమును సరొ్గన లేక వారిచే మృతుడగు కథయిందు వర్ణింపబడినది. తంథానె తానెయను నూతకపదముగల గేయరచనమిది వాడుక భాషలోనున్నది. కర్త పేరిందు గానరాదు.

No. 2517. కుమారరాముని కథ.

KUMĀRARĀMUNIKATHA.

Substance, paper. Size, $14\frac{1}{8} \times 10\frac{1}{4}$ inches. Pages, 147. Lines, 24 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, old. Mode of writing, good.

Begins on fol. 61-*a* of the MS. described under D. No. 2502.

Complete.

Same work as the above.

(వి-వి)—

సమగ్రము. వ్రాత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు కలవు.

పూర్వము నోలె.

డి. నెం 2516 రు ప్రతి కిది మాతృక.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 2502 రున జూచునది.

No. 2518. గాంధారి కథ.

GĀNDHĀRĪKATHA.

Substance, paper. Size, $12 \times 9\frac{1}{2}$ inches. Pages, 196. Lines, 20 on a page. Character, Telugu, Condition, good. Appearance, old. Mode of writing, very good.

Begins on fol. 1-*a*. The other work herein is 99-*a*. Bālanāgamma Katha.

Complete.

This is a popular ballad in colloquial Telugu the story of which is as follows :—

King Māndhāta of Valugoṇḍa had a son Soyita and a daughter Padmagandhi. Padmagandhi was married to king Vaśapati of Tārasila. Padmagandhi had a daughter called Gāndhāri whom she wanted to give to her brother Soyita in marriage. But Gāndhāri married Bālarāju of Sundaragiri, son of Gāndīvarāju and Vēḍukarāmakka and a nephew of Vaśapati.

Beginning :

ఇది కథ ఇదిమార్గం వినుపింతు వినుడి

పురజనులార వో పుణ్యాత్ములార

అదియట్లు కథ యనగ వినుపింతు
ఆయంపి విరుపాక్షియని గొంది భూమి
కెంపిళ గంగావతని యేటి గ్రామ
దేవరాను—వీరకుంభిసిరాజు విక్రమార్కుడగుట
అతనికి నిజరాణి అలికులవేణి
ఉత్తర కాంబోదియన్నదే తారశిల పట్టణము
యేలాగంటి దంటే
ప్రొద్దోయిచూచిన పొన్నపూసినట్లు
జామాయి చూచిన జాజిపూచినట్లు
నెబ్బరనేరేళ్లు మోదుగుపూచిన చందం
అదిగాక—ఇంటింట నారికడములు ఇరువైన మేడలు
పొడుగాటి మిద్దెలు భువనేశ్వరాలు
అడుగడుగు బావులు ఆట కూటములు
చిరమల్లె సాలలు చిత్ర సాలలూను
ఆపట్నం యేలేరాజు యెవరంటే
రాజు వశపతిరాజు ఆరాజు యిల్లాలు
దేవశిరోమణి దేవపద్మగంధి
పుట్టి పన్నెండూ పెరిగీ పన్నెండూ
పన్నెండు పన్నెండు ఇరవైనాలుగు యేళ్లు వెళ్లెను.

సరిగ సంతానఫలం లేక నొయ్యరాని నోములున్నూ, పట్టరాని వ్రతాలున్నూ పట్టెను. అందు నా సంతాన ఫలం అందదాయెను. ఆకంతా పతిగా నోమెను. కాశీ తీర్థం గంగకు నోమెను. గంగ తీర్థం కాశికి నోమెను. రాతిరాతికి మ్రొక్కెను, గుంటిగుంటికి మ్రొక్కెను, పెండిళ్లు లేని వేద బ్రాహ్మలకు పెళ్లిళ్లు చేయించెను.

End :

ఆవేళ తారసీల పట్టాము వారు అల్లుడికి చదివించే వాలుగొండపట్టాము మేనవక్కకోడలికి చదివించే సోయితుడు అయిదోనాడు రవోరీ అదియకంక లేమీ కంకణాలు యిప్పిరీ సోయిత మహా రాజేమీ వాలుగొండ పోయినాడు బాలరాజు తల్లితండ్రీవారి భూమికెల్లిరి గాంధారి తలితండ్రీవారి భూమికెల్లిరి గాంధా- బాలుడూ సోబోవక్క పాయానావారు రాజ్యమేలుతున్నారు. గాంధారి చరిత్ర విన్నవారికి తొలగిపోవును దోషములు. కలుగుచుండు భాగ్యములు ఆలకించి విన్నవారికీ ఆవుల మందలు యేమీ కోరివిన్నవారికీ కొడుకులు కొమార్తలు గలిగి అయిదో తనము గలిగి ఆయుస్సులు కలిగి పాడి పంటలు గలిగి సుఖంగావుందురు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

వాలుగొండపట్నమేలే మాంధాత రాజుకు సోయితరాజు అని కొడుకు, పద్మగంధి అని కూతురు ఉండిరి. పద్మగంధి, తారశిలపట్టణమునేలు వశపతి రాజు భార్య. ఆమెకు గాంధారియనునామె

కూతురు. పద్మగంధి తనకూతురైన గాంధారిని తన సోదరుఁడయిన సోయిత రాజుకిచ్చి పెండ్లిసేయ దలచెను. వశపతిరాజుకు సోదరి వేమక రామక్కయని సుందరగిరి పట్టణమేలు గాండీవరాజు భార్య యుండెను. వారికి బాలురాజని కొడుకుగలడు. గాంధారి సోయితరాజును దిరస్కరించి యా బాలురాజును బెండ్లాడు కథయిందు వర్ణితము. "తంథానతానె" అని ఊతపదముగల గేయరచన మిది. ఇందలి భాష పామరులవాడుక భాష. ఎడనెడ మంచిమంచి పలుకుబళ్లున్నవి. రచయిత పేరెఱుఁగరాదు.

No. 2519. గాంధారి కథ.

GĀNDHĀRIKATHA.

Substance, paper. Size, $13\frac{1}{4} \times 9\frac{1}{2}$ inches. Pages, 181. Lines, 21 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 1-*a* The other work herein is 95-*a* Bālanāgamma Katha.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము వ్రాఁత మంచిది. తప్పులు చాలగలవు. శైథిల్య గ్రంథపాతములున్నవి.

పూర్వము వోలె.

ఇందలి గ్రంథాంతరము :—95 a బాలనాగమ్మ కథ.

No. 2520. గీత గోవిందము.

GĪTAGŌVINDAMU.

Substance, paper. Size, $9\frac{3}{4} \times 10\frac{5}{8}$ inches. Pages, 68. Lines, 20 on a page. Character, Telugu. Condition, good. Appearance, new. Mode of writing, fair.

Incomplete.

This is a Telugu rendering by Veṅkaṭanārāyaṇa Kavi of the Sanskrit work Gītagōvinda by Jayadēva.

Beginning :

వ. లక్షణాపరిణయ కృష్ణవిలాసాది సంస్కృత ప్రబంధంబులును, మదనగోపాల విజయ రసో త్తరంగిత త్రిలింగ భాషాకృతి ప్రతానంబుల నుపమోత్ప్రేక్షా ముఖ్యార్థాలంకార వృత్త్యను ప్రాసాది శబ్దాలంకార భాసురధ్వని గుణీభూతవ్యంగ్య చిత్ర విచిత్రత ప్రఖ్యాతోత్పాద్య మిశ్రవృత్త విఖ్యాతం బుగా రచియించి రసిక మనోరంజన నిదానంబును రమణీయ రాధికారమణ శృంగార పదానంబును విద్వజ్జనానంద సంధానైక తానంబును, మృదు మధుర పదవితాన.........సకల సద్గుణ నిధానంబగు గీత గోవిందాభిదాన కృతి ప్రధానంబు ప్రశస్త గోష్ఠీపాక సంవిధానంబుగా రచింపుమని సబహు మానంబుగా కర్పూర...............

*　　　*　　　*　　　*

శా. శ్రీరాధా వనితాదివల్లవ మృగాక్షీరాజి విద్యుల్లతా
వారంబైతగ...... యెడ దివ్య స్నిగ్ధ శ్యామలధారాధర

స్ఫోగారాకారతనుండు నా మదనగోపాలుండు వెల్లంటకా
వేరిత్యా వరనందనుం గనవపృథ్వీనాథునిన్ బ్రోవుతన్.

Colophon :

ఇది శ్రీమదన గోపాలకృపాలహరీ విశంకట కటాక్ష వీక్షా సమాసాదిత ప్రోదక్షమ లలిత కవితాల తాల వాలతాభాసి వాశిష్ఠ వంశకీర్తి ప్రతిష్ఠాసంపాది ఋగ్వేది రామధీమత్కుమార తిర్మల సుధీమణి సుధా జలనిధాన కల్పతరు వదప్పకొండార్య వరపౌత్ర వేంకటపతి సుకవిపుత్త్రి చిత్రభాషా నిరాఘాట నాటకాలంకార మర్మకర్త బ్రహ్మవాదితా కుమారిలకుల కుమార కవిరాజ కంఠీరవ బిరుదాంక వెంకటనారాయణార్య ప్రణీతంబైన గీత గోవిందాభిధాన కృతి ప్రధానంబునందు చతుర చతుర్భుజ మను దశమాశ్వాసము.

End :

ఉ. పానుపు చెంతకున్ జనెడు భామినిఁజూచి సఖీవితానముల్
తేనిపనిన్ రచించుకొని లేచి .....వైచనన్ రమా
జాని మొగంబుకంతు రణసజ్జత గన్గొనఁదల్పి యాళిసం
తానము తోడనిల్వెడలె నానయునానయు బూనె-నోయనన్.

* * * *

క. మనస్తూరీ కృతలోలా
కస్తూరీ తిలక ఫాల కంసవిఘాలా
మస్తకభృత శిఖివాలా
హస్తకలిత వేణునాళ హాటకచేలా!

(వి-వి.)—

అసమగ్రము.—ఆదినుండి ఏకాదశాశ్వాసమున కొంతదాకఁ గలదు. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యములేదు. గ్రంథపాతములు చాలఁగలవు.

జయదేవకృత గీతగోవిందమునకిది తెల్గుసేఁత. కవిరాజకంఠీరవ బిరుదాంకుఁడు ఋగ్వేది వేంకట నారాయణ కవి దీనికిఁగర్త. విశేషములకు చూహ్యత గ్రంథ భాగముగాంచునది.

No. 2521. గుత్తెనదీవి రామాయణము.

GUTTENADĪVI RĀMĀYAṆAMU.

Substance, palm-leaf. Size, 14½ × 1¼ inches. Pages, 73. Lines, 6 and 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 99-*a* of the MS. described under D. No. 1398.

Complete.

The story of Rāmāyaṇa is described in this and the work is dedicated to God Hanumān worshipped at Guttenadīvi in Gōdāvari district.

Beginning :

శరణు శరణుదేవా మహానుభావా
శరణు శరణుదేవా పరమాత్మ వో

పరమదయాకర కరుణించవేనన్ను
కరుణా సాగర!
శరణు రావణ కుంభకర్ణాదులుమించి, దేవత
లనుబట్టిదెచ్చి బాధించి, వేయివేల విధముల
వేడిరి మించి ఆవధమూసురలు ఆనతిచ్చిన
మీకు శరణు శరణు దేవా?

* * * *

అనియిట్లు దేవతలందఱనీవు వనచరు
ల్వేగరావలెనన్నావు, తరుణిశేషునినో
దరుగమ్మన్నావు, హరుని గుత్తినదీవి
హనుమా, శరణు శరణు దేవా.

End:

రామునినవె గుత్తినదీవిభాముసికినిగా
రామువిచ్చె బ్రహ్మపదవి రమ్యమమరగా
కోమలాంగి వానిభాగ్యమేమనగ వచ్చును
మనకు రాము గొల్చియుండాము రావె
వేగముగా, ఎట్టి నీచుడైనగాని యేకచిత్తు
డై మదిని వట్టిమాటలాడి చాల తొట్టి పడకను,
పట్టాభిషేకమహిమ పరగ
విన్నవారికెల్ల గట్టిగాను రాముడు పదవి
గలుగజేసెనూ.

మంగళారతి.

కరుణాకరునకు పంకజమిత్రవంశ్యునకు
పరమేశునకు లోకపాలునకునను,
కరిరాజ వదనునకు? ఘననీల వర్ణునకు
కరుణాసాగర రమాకాంతునకునూ ॥జయమంగళం॥
మంగళం మంగళం మార్తాండ తేజునకు
మంగళం మారీచ మర్దనునకూ మంగళం మదను
తండ్రికి జయాజయ మంగళం శ్రీరామా
హితపతికినీ జయమంగళం......

గ్రంథాంతమందీ వ్రాతగలదు:—

"ధాతనామ సంవత్సర ఆశ్వీజ శుద్ధ 2 ఆదివారం రోజునకు గుత్తినదీవి రామాయణం ప్రతి నున్న క్రమానను కూనం రెడ్డి చిన రామకృష్ణమ్మ వ్రాసెను."

(వి-వి.)—

సమగ్రము. వ్రాతమంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

గోదావరి మండలములోనగల గుత్తెనదీవి పురమున వెలసిన హనుమంతుని కంకితముగా గేయరూపముగా రామాయణమిది గలదు గ్రంథకర్త హనుమంతుడను పేరుగలవాడేని కావచ్చును.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1398 రున జూచునది.

No. 2522. గేయములు.

GĒYAMULU.

Substance, palm-leaf. Size, 15¼ × 1¼ inches. Pages, 63. Lines, 5 and 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good.

Begins on fol. 1-*b*. The other work herein is Cāṭupadyamulu 33-*a*.

Incomplete.

Contains songs mostly of erotic nature. Written by different writers. A few moral and humourous songs are also found in this. Many of the songs are dedicated to various poets and Gods worshipped in different places.

Beginning :

పల్లవి.

బళిరా వైరాగ్యమెంతో బాగైయున్నదీ, చం
చలమైన మనసు నిశ్చలమైయున్నదీ
బళిరా వైరాగ్యమెంతో బాగైయున్నదీ
అరిషడ్వర్గములంద్దె అంటుకున్నదీ శ్రీ
హరినామస్మరణ జిహ్వకనువైయున్నదీ మనసు,
గురుపాదాబ్జములందే కుదురైయున్నదీ చిత్త,
మిరువైయారింటివారి కిరవైయున్నదీ
పరులాధనము పెంచుపగిదైయున్నదీ అల్ల
పరభామలందె మాతృభావమున్నదీ, నాకు
పరతత్వమందె బుద్ధి బలువైయున్నదీ.
* * *

రేగుప్తి రాగము-పల్లవి.

నీవేనా శాస్త్రిము, నాచేతకానుంటే
నీయక్కమటియొక్కతే, అదిగాకుంటే
దానక్కయింకొక్కతే
పాపో యెవతైన పుణ్యానికి రాదు
దేవరంభయైన తేతెప్పునపోదు
అతిమోహమునవచ్చి మమగూలవైవాలి
బతిమాలిననాటి బలిమె యెక్కడపోయె
పతకమిచ్చినగాని పలుకనంటివి నాతో
మెతుకూలు చల్లితే క్షితిలో కాకులు లేవా.

End :

పంతువరాళి త్రిపుట పల్లవి.

ఎంతో పేదవాడే వేణుగోపాలు
డెంతో పేదవాడే
అంతా పేద కాకుంటే అలనాడు కుచేలుని
అటుకులకీ చెయిచాచునా ॥వేణుగోపాలు డెంతో॥
పండా మంచమేయుంటే భావజజన కుడూ
పాముపై పవళించునా ఉండాయిల్లే ఉంటే
పుండరీకాక్షుడు ఉదధివాసము చేసునా
అండా వేరేయుంటే అచ్యుతుండాదనుజూనీ
అవని దానమడుగునా ఓ చెలులార !
కట్టావస్త్రిమెయుంటే కంసవైరీ గోపాంగనల
చీరలాసించునా పొట్టనిండితే శౌరి పోరి
గిల్లజారఁడి పొంచివెన్న త్రుచ్చిలీనా
గుట్టాగలిగియుంటే గోవిందుడీలాగు
గోపులబాగాచునా, ఓ చెలులారి ! ॥ఎంతో॥
పరిపాటివాహనమే ప్రద్యుమ్ననకునుంటే
పక్షినెక్కితిరుగునా గుఃరైన వాహనమే
మురహరునకునుంటే గరికిపోచబట్టునా
దరివేరేయుంటె శ్రీధరుడసిశము నిజ
దాసుల కంచజేరునా ఓచెలులారా ! ॥ఎంత పేదవాడే॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులు లేవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

ఇందు చాల శృంగార పదములు అనేకులు రచించినవి గలవు. నీతి హాస్య స్తుతి విషయకము లును గొన్ని గలవు. బెజవాడ, కొలూరు, వేమకోట, కందుకూరి వీరేశలింగ శౌరి (రాజమండ్రిలో నీనడుమనుండిన వీరేశలింగము పంతులుగారు కారు) కురుగంటి, విజయనగరము, పెతపాడు, సింహాద్రి నరసింహస్వామి, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి, కంచిపురీశ్వరుడు ఇత్యాది గ్రామ దేవ కవి నామాంకితములగు పెక్కు గేయములున్నవి.

ఇందలి గ్రంథాంతరము 33a చాటు పద్యములు.

No. 2523. గేయములు.

GĒYAMULU.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Pages, 14. Lines, 4 and 5 on a page. **Character, Telugu.** Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 1-*a* of the MS. described under D. No. 1399.

Incomplete.

Contains some miscellaneous songs.

Beginning :

నంద నందన గోపాలకృష్ణా నవనీతచోర
గోపాల . .. .వోద్ధార గోపాల ॥ 2 ॥
కందర్ప శతకోటి సుందాకార శుభకార మందహాస శ్రీ గోపాల ॥ 3 ॥
బృందావన గోపాంగనానంద చంద్రాననశ్రీ గోపాల ॥ 4 ॥

* * * *

గోవిందుడే వేల్పు కోపమే పగదాయ
దైవబలమే బలము ధర్మమే జయము ॥ గోవిందుడే వేల్పు ॥
కరుణయే చుట్టంబు గాయత్రియే జపము
పరపీడనమే మహా పాతకంబు
మరణమే భయము అభిమానమే భూషణము
పరహితమె సుకృతంబు ప్రాణమే తీపు ॥ గోవిందుడే వేల్పు ॥

End :

కులమెంచగానేల గుణమే కారణము
కులబిందు కులమాయ కులమెక్కు వేది॥

* * * *

కశ్యప భరద్వాజ గౌతమ గార్గేయ శుక
శౌనకాది మునీశ్వరు లెవ్వరు, వ్యాస
వాల్మీకాది వశిష్ఠ మొదలైన........
యీాకులే కాదా॥ కులమెంచగా నేల గుణము కారణము॥

(వి.వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.
వేదాంత విషయక గేయము లిందు గలవు.
ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1309 రున జూచునది.

No. 2524. గేయములు.

GĒYAMULU.

Substance, palm-leaf. Size, 13⅞ × 1¼ inches. Pages, 38. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair.

Complete.

Contains songs on Bhakti vēdānta, etc.

Beginning :

......పాడిగేదెను బంధించి పితికిన నీరుగలగునియట్టి పాలివి, నెలతలారా! పాలుగొనరే, పాలుగొనరే అమ్మలారా పాలుగొనరే వాడవాడల నీరుగలయనియట్టి పాలివి నెలతలారా! పాలుగొనరే ॥ గట్టిగా నట్టికల నుట్టిబిలికియు, పెట్టియా గ్రళయాగ్ని మీదను అట్టుకట్టగ కాచి తామసమారగా

బోశి పట్టుకొని గురువాక్య తత్త్వము చిట్టిముత్యంబంత తోడిడి, గట్టు తెలిసిన వారికిదుగో గట్టిపెరు గిదుగో పెరుగు గొనరె॥

End :

ఏమాని కోరితివే జంగమయ్యను, ఏమమ్మజగదీశ్వరీ, భామారో నీ కెట్లు ప్రేమము పుట్టెనో కాని యే మాని చెప్పదునే కామితార్థము జెందు లెఱుగని కామవైరిని గోరితివి నీ నోము ఫలమిట్లుయ్యె మాటల కేమిటికి నా భానునాతే॥ ఏమాని కోరితివే !

* * * *

సన్నుతాంగిరో శ్రీ భీమవరమున నున్న శ్రీ భీమేశలింగని ఎన్ని దినముల గూడుకొని నన్నిలచి తివి, జగదంబ గౌరి ! ఏమాని కోరితివే జంగమయ్యను॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథ పాతములు లేవు. భక్తి వైరాగ్య వేదాంత స్తుతిపరములయిన గేయములు పెక్కు లిందు గలవు. పలువురు రచించినవి.

No. 2525. గేయములు.

GĒYAMULU.

Substance, palm-leaf. Size, $14\frac{1}{2} \times 1$ inch. Pages, 48. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 18-*a* of the MS. described under D. No. 2020.

Incomplete.

Contains songs on Bhakti and Sṛṅgāra.

Beginning :

జయ మంగళం శుభ మంగళం
మంగళము మంగళము మధువైరి రాణికిని
మంగళము కమల కోమల పాణికి
మంగళము వరకీర మంజుతర వాణికిని
మంగళము సమదబంభర వేణికి॥ ॥ పల్లవి ॥

* * * *

వీరా యీ చలమేలరా శ్రీ అర్ధనారీశ నను నేలరా
తారసిల్లి మరు డీరసమునవిరి
నారాసముల చలపోరుచు నేయంగ
సారెకు నీపద సారాసాముల నెద
గోరివచ్చితిర కూరిమిమీర ॥ పల్లవి ॥

End :

బంధుపోషునకు భాగ్యవిశేషునకు
సింధుగంభీరునకు మంగళం

బంధుర నీతి యుగంధరునకు......వారికిని మంగళం॥
బిరుదం తెంబరగండ బిరుదాంకునకును
శరణాగత రక్షణశాలికిని
స్థిరముగ సింహాసనాసీనుడై
కరమొప్పు చిక దేవ ఘనునకును

(వి-వి.) —

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

భక్తి, శృంగార విషయకములగు గేయము లిందున్నవి. కొన్ని యాకులమీద ఔషధ యోగములు తాళ లక్షణములును గలవు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 2020 రున జూచునది

No. 2526. గేయములు.

GĒYAMULU.

Substance, paper. Size, 12⅛ × 7⅞ inches. Pages, 27. Lines, 16 or 17 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 85-*a* of the MS. described under D. No. 1801.

Incomplete.

Contains some songs on Saivism and Vaiṣṇavisim. The name of the author is not known.

Beginning :

నాదాము చెవులా వింటానె, నాసికాగ్రమె చూచును, నాద పీఠ మెక్కి తినమ్మా యెక్కినంతలో ఆదిత్యు డుదయించెనమ్మా, ఉదయించినపుడె పాదుకొన్న నడినెత్తిలో పండువెన్నల బయలంది ॥ పల్లవి ॥

Fol. 87 B.

* * * *

మానావమానం బని యద్ధిమానం బెన్నడులేని తానననగా నేరని శివధ్యానం బౌనెన్నటికో, ఆనంద బాష్పములు తన మేన పులకలు దోపగను లోకైకలింగములో నా చిత్కళలో లీనంబౌనెన్నటికో॥

* * * *

End :

ఆకాశ అక్షరమందు ఆడుచూ ఉండును, ఇరువైఅయిదు . తత్త్వంబులై ఇరువైఅయిదు గుణంబులై ఇరువైఅయిదు గురు ఆళ్వారులై ఈ ప్రణవానకు ద్వయమై కదిలె మిదిలే వసులవారై యుందురు॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంతే తిన్ననిదే. తప్పు లున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

శైవ వైష్ణవ వేదాంత విషయకములగు గేయము లిందు గలవు. కర్త పేరెఱుంగరాదు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1801 రున జూచునది.

No. 2527. గేయములు.

GĒYAMULU.

Substance, palm-leaf. Size, 11½ × 1 inches. Pages, 12. Lines, 4 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not good.

Begins on fol. 13-*a* of the MS. described under D. No. 1482.

Incomplete.

Contains songs addressed to God Venkatesvara and Narasimha worshipped at Kadiri. The name of the author is not known.

Beginning :

సోముకాసురుని చంపి సొక్కి నోరు దెరచితివో, భూమి మోవ లేక వ్యధబుట్టి నోరు దెరచితివో, ఆము కొని కిటి రూప అమరి నోరు దెరచితివో, స్వామి యొరిగింపుమీ మహిమా భీకు హేమాక్షు భేదించి నోరు దెరచితివో ॥ ౧ ॥

End :

వీరావతారునకు విభవ గుణశీలునకు
క్షీరాబ్ధి శయనునికి శ్రితరక్షుకు
కారుణ్య శాలికిని కదిరిపుర నిలయునకు
ధీర వేంకటపతికి స్థిరమతికిని
జయ మంగళం శుభ మంగళం॥

దీనికి తర్వాత కన్నడ గేయ మొకటి గలదు.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పు లున్నవి. గ్రంథపాతము లేదు. శైథిల్యమించుక గలదు.

కదిరీపురములోని వేంకటేశ్వరస్వామిమీది పాటలు, నృసింహస్వామిమీది పాటలు నిందు గలవు.

కర్త పేరెఱుంగరాదు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1482 రున జూచునది.

No. 2528. గేయములు.

GĒYAMULU.

Substance, palm-leaf. Size, 6⅝ × 1⅜ inches. Pages, 15. Lines, 4 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 43-*a* of the MS. described under D. No. 1878.

Incomplete.

Contains a few erotic songs.

Beginning :

లలనా నే తాళగలనా ఓ యమ్మలార
లలనా నేనిక తాళగలనా లలనరో కనకపురి
వనవాసుం డలుకంజేసి నన్నలయించెనె వో ॥ లలనా ॥
మదను డదుగో వచ్చె చూండు, విరులా బాణము లనెద

బూని వేయా జూచినాడు అదియుంగాక అదననీ
మది బెదరగ మగకొదమ తుమ్మెద కదుపుల
రద నదనశాయ వో లలనా॥ ?
విజా వలచితినే ఓ బాలా యిద్దారిలోన
జాతీ మేలయితే బాడాజాలా, అనుదినమును
నామనమునఁ బెనగొని యెనసియున్న దానను
దాన వో లలనా నేనిక తాళగలనా॥

End :

కన్నె వావీ చెట్టుకిందా, సన్న సూదులు నే దంచంగా సన్న జేరి సున్న మడిగేవు ఓ నా ...కాడా దాని భావము నీకు తెలుసూనా? కంచి మేకా పాలు దెచ్చి పెంచుకొన్నా నా కురూలు వక్క నాటి వలపుకోసామే, ఓ నా వైలూకాడా, పంచదారా పందిటిలో మంచు తేనె వానా గురిసె, కంచు గుబ్బలు మంచున దడసెరా ఓ నా వయిలు కాడా దాని భావము నీకు తెలుసూనా?

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

వినో కొన్ని శృంగార గేయములు గలవు. రచయితల పేళ్లు లేవు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1878 ఁన జూచునది.

No. 2529. గేయములు.

GĒYAMULU.

Substance, palm-leaf. Size, 6 × 1¼ inches. Pages, 256. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 1-*a*. The other work herein is 129-*a* Gaṅgāgaurīvilāsamu (Yakṣa gānamu).

Complete.

Contains some devotional songs suitable for singing at prayer time and also some songs on erotics.

Beginning :

పరమపద గోవింద మాధవ పద్మనాథ జనార్దనా!
ధరణి ధర కరివరద వామన దైత్యహర బలి బంధనా॥
శరణు శరణూ॥
పల్లవి ॥
శరణు శ్రీ వైకుంఠనాయక శరణు శ్రీ పురుషోత్తమా!
శరణు శ్రీధర గరుడవాహన శరణు వెంకటనాయకా॥ ॥ శరణు శరణూ ॥
జలజనేత్ర ముకుంద కేశవ శంఖచక్ర గదా ధరా!
జలజశయన ఉపేంద్ర అచ్యుత శైలధర నారాయణా ॥శరణు॥

ఆది యోగి మునీంద్ర వందిత అఖిల సురగణ సేవితా!

వేదవినుత విరించ.......... ...వేంకటేశ నమో నమో॥ ॥శరణు శరణూ॥

End :

న్యాయ మానను నేచనూ, తనూ, పాయలే

పాయ లేనని చెప్పడీ, చెలులూ ॥ న్యాయమా॥

* * * *

చెలికత్తె చేతనే చెప్పంపుదునో లేక

పొలతినే తలపోసి పోదునో పోయినను

పలుకునో పలుకడో పలుకకుంటే మఱి

ప్రాణములు మది నిల్వవూ

అలుక కొలఁగాఁదమ్మ ఆడువారికి నిఁక

అలిగి విభులను బాసి యెట్లుందురో కాని

............క గుండె తల్లడింపుచు నుండు

నను నేలె............చెలులూ న్యాయ ॥120॥

గ్రంథాంతమున నిట్లు గలదు—

"ఇక్కడికి నూటయిరువై పదాలు అయెను. మఱివక పుస్తకానా వేరే వ్రాసినది. ఈ ముందర గంగా గౌరీ విలాసం యక్షగానం వ్రాసినది."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

భజన కీర్తనలు కొన్ని, చాల మనోజ్ఞములయిన శృంగార గేయకులు కొన్ని యిందు గలవు.

No. 2530. గోపికా గీతలు.

GŌPIKĀGĪTALU.

Substance, palm-leaf. Size, 15¼ × 1¼ inches. Pages, 19. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair.

Complete.

Contains the Gopikāgīta found in Bhāgavata, its Telugu rendering by Bammera Pōtana and other songs written on the lines of Gopikāgita addressed to God Chenna-kēśavaswāmi at Cōḍavaram.

Beginning :

జయతి తే ధికం జన్మనా వ్రజ

శ్రయత యిందిరా శశ్వదత్రహి

దయిత దృశ్యతాం దిక్షుతావకాః

త్వయి ధృతాసవస్త్వాం విచిన్వతే.

పద్యము.

క. నీవు జనించిన కతమున

నోవల్లభ, లక్ష్మియుంద నొప్పెనధికమై

నీవెంటను బ్రాణములిడి
నీవారరసెదరు చూపు నీరూపంబున్.

దరువు.

నీముద్దు మోము చూప వోయియా
రావోయియా కృష్ణా !
మామీద కోప మేలనోయియా
శ్రీమంతంబయి, చెలఁగు సద్వ్రజ
ధామము నీవవతార మొందుటను. నీముద్దూ—
మేము నీవారము గామోయియా
మా జీవములు-మీమీద నుంచుకున్నామో యియా
స్వామీ మీదర్శనము గోరుచును
వేమరు దెసలను వెదకి యలసితిమి, నీముద్దూ.—

End :

ను. అని యిట్లంగనలంచిత స్వరములతో నంకించుచుం, బాడుచున్
దను రావేయని చీతి యేడ్వఁగఁజగత్ప్రాణుండు త్రైలోక్యమో
హనుఁడై మన్మథ మన్మథుండయి మనోజ్ఞాకారియై హారియై
ఘన పీతాంబర ధారియై పొడమె తత్కాంతా సమీపంబునన్.

* * * *

జడి జడి వానలు బడి బడి తిరుగుచు
పరివారి నుడువులుబరి మేటిరీతి
బడిచాడి గొల్లల నుడుగూలు విని కొండ
గొడుగుగా బట్టిన బుధుతవానికిని "ఉయ్యాలో"
తళుకు గులుకుశాయలు జెండపేరింటు
చెలువంపుఁజిలుకల కొలుకులను
వలకొప్ప శ్రీ చోడవరపట్టణమునని
ప్పలు మెలగుచున్న కేశవ స్వామికీ
ఉయ్యాలో జొంపాలో మా వొప్పుల కుప్పనికీ
ఉయ్యాలో జొంపాలో.

క. వచ్చిన వల్లభుఁగనుఁగొని
విచ్చేసె నటంచు సతులు వికసిత ముఖులై
యచ్చుగ నిలిచిన ప్రాణము
వచ్చిన నిలుచుండ నవయవంబులభంగిన్.

గ్రంథాంతమం దీవ్రాత గలదు—
ప్రమాదినామ సం॥ చైత్రబ ౫ గురువారం రాత్రి సరికి
యీ గోపికా గీతలు సంపూర్ణం

(వి-వి.)—

సమగ్రము. వ్రాత యొకమాదిరిగా నున్నది. తప్పులు చాలగలవు. శైథిల్యగ్రంథ పాతములు లేవు.

శ్రీ భాగవతము (సంస్కృతము)నఁగల గోపికా గీతములును, బమ్మెర పోతన కృత తదాంధ్రీకరణమును, నింక నెవరివో దరువులు నిందు గలవు. ఈ దరువులు గోపికాగీతల ఛాయననుసరించి కలవేకాని భాషాంతరీ కరణముగాదు. దరువుల రచయితపేరు తెలియరాదుగాని యివి చోడవరపట్టణ చెన్న కేశవస్వామి పేరనున్నవి.

No. 2531. చిట్టన్నగారి వచనములు.

CIṬṬANNAGĀRIVACANAMULU.

Substance, paper. Size, $12\frac{1}{8} \times 7\frac{7}{8}$ inches. Pages, 4. Lines, 16 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 83-*a* of the MS. described under D. No. 1801.

Incomplete.

Contains songs bearing on saivism addressed to God Mallikārjuna.

Beginning:

వ్రతమేవిధమున ఆచరింతురూ
ఏ వ్రతమునకు శంభుఁడు ప్రియుఁడు
వ్రతశబ్దంబున కర్థంబెటువలె
వ్రతులను మాకెరుగింపరయా.

*　　*　　*　　*

శైవ సప్తకము లెటువలె నాయెనో
షట్ స్థలంబులు నెటువలె నుండెను
షడ్ధ్యా . . . . అనగానేవీ
స్థావరజంగమ విధమేది
దైవములోపలి రహస్యమును
సద్వివేకులై శ్రీగిరి శంభో
ప్రసిద్ధులై ధరలో వెలసిన
స్వభావులను మాకెరుగింపరయా.

*　　*　　*　　*

End:

సరసమాడగ వయసుబోయెను
చందమాయను జన్మమంతయు
వరుసతోడుత భ్రమరకీటమువలె జాయవయ్యా
పరుసమంటిన యినుముబంగరు పావనం మమ్మేలుకోవయ్యా
హరుడు శ్రీహరి మల్లిఖార్జున లింగమా శరణూ॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

శైవ వేదాంతవిషయమిందలి గేయములచే ప్రతి పాదితము. శ్రీగిరి మల్లికార్జున స్వామికీ గేయము లంకితములు. గ్రంథాదిని చిట్టన్నగారి వచనములని గలదు. కాని దీనికి పేరెట్లు వచ్చెనో తెలియదు. కర్త పేరెఱుంగరాదు. ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1801 రున జూచునది.

No. 2532. చిలుకపాటివారి వచనములు.

CILUKAPĀṬIVĀRIVACANAMULU.

Substance, paper. Size, 11⅞ × 7½ inches. Pages, 6. Lines, 22 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good.

Begins on fol. 174 of the MS. described under D. No. 1470.

Incomplete.

Contains songs on saivism, addressed to Basavēśvara. The name of the author is not known.

Beginning :

ఏకాంత విడిచి నీవేకాంత కేగేవు
నాకాంతయొరిగించి నటనజీవి
ఏకాంత వైకాంత పొంది పొందకముందె
నాకాంతయొరిగింతు నటనజీవి ॥ ప ॥

* * * *

కాకి కోవెలపిల్ల ఘనముగా పెంచును,
చీకాకు కడదన్ని చెలగి చెలగి
యీకులము చిలుక పాడీశుభక్తులగన్న
కాకికోవెలగన్న గతిని బసవన్నా ॥యెందునైనా॥

End :

కావుకావు కావు మమ్ము భద్రకాళికాదేవి రుద్ర
నీళుపట్టి కానవెలసినట్టి వీరభద్రలింగమా కావు కావు॥
మాటువిప్పి భరణిసొమ్ము ముట్టగానె తుమ్మిరమ్ము
కాటుకింత మెదటికంటి కరగిపశిడి బొట్టువెట్టి
తాటదీపులాడివెంట తగిలివస్తి మమ్మయింత॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

శైవ వేదాంతమునకు సంబంధించిన గేయము లిందున్నవి. ఇవి చిలుకపాటి బసవేశ్వరున కంకితములు. కర్త పేరిందుఁగానరాదు. చివర, శృంగవరపుకోట మల్లికార్జునస్వామిమీఁద కీర్తన యొకటి కలదు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1470 రున జూచునది.

No. 2533. చిలుకపాటివారి వచనములు.

CILUKAPĀṬIVĀRIVACANAMULU.

Substance, palm-leaf. Size, 7 × 1 inch. Pages, 20. Lines, 4 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writting, not good.

Incomplete.

Similar to the above.

Beginning :

ఎన్నడైనాబంటు పాద మెన్నడైనా గడిగెనా
చిన్నికృష్ణు నారదన్న చేరికాళ్లు గడగడా
నిన్నుగొల్చునాడు వీడు నీకు భక్తుడందురే
కన్నుదీసి పూజచేస్తే కమలలోచనుడందురే ॥ప॥

* * * *

కావుకావు మమ్ము భద్రకాళికాదేవిరుద్ర
నీవుపుట్టి శౌనవెలసినట్టి వీరభద్రలింగమా ॥కావుకావు మమ్ము॥

* * * *

End :

ఇక్కువందు చిల్కపాటి యీశుపాదపద్మములు
లెక్కపెట్టి మాధవుడు వేడుపుష్ప దిక్కవనుచు
గక్కునాను యండకన్న గాకిగుడ్లు బెల్లగించి
దక్కనిచ్చె బసవరాజు ధన్యుఁడెంతవాడయా ॥కావు॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములు లేవు.
పూర్వవర్ణిత గ్రంథమువంటిదే. కర్తపేరిందు గానరాదు.
విగంటివారి వచనములందలి యొకభాగమీ గ్రంథాంతమందు గలదు.

No. 2534. చిలుకపాటివారి వచనములు.

CILUKAPĀṬIVĀRIVACANAMULU.

Substance, paper. Size, 11⅞ × 7½ inches. Pages, 3. Lines, 20 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of wiriting, good.

Begins on fol. 184-*b* of the MS. described under D. No. 1470.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతమంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.
పూర్వమువోలె.
ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1470 రున జూచునది.

No. 2535. చెంచు కథా గీతము.

CEÑCU KATHĀ GĪTAMU.

Substance, palm-leaf. Size, 14 × 1¼ inches. Pages, 17. Lines, 4 and 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, not good.

Begins on fol. 12-*a* of the MS. described under D. No. 127.

Incomplete.

Contains songs addressed to God Ahōbala Narasīmha. Author is not known.

Beginning :

......వాణిదేవి మదినిదలచి
సర్వభూషణుని విష్ణుసన్నుతించెద
చెంచు నారసింహునికిని అంచితముగ
......కంభమందు వెడలి హిరణ్యకశ్యపుని జీరినట్టి.
నారసింగ రనగ యహోభళాన వెలగుచుండెను
క్షీరరాశి... ... ...రప్పుడూ.
వేడ్క పెండ్లియాడె చెంచువేటరాయడు
ధర్మపత్నితోడగూడి తగిలి వర్తింపు
చుండె నిమ్మళముగ.

End :

అనిన ప్రాణవిభునిగూడి యందమయిన లక్ష్మీదేవి నిమ్మళముగ నాభళాన నిలిచి రంతటా। మచ్చిక లరగగూడియుండె మలసి సింగరీ. 143.

(వి-వి)—

అసమగ్రము. వ్రాంతమంచిది కాదు. తప్పులుగలవు. శైథిల్య గ్రంథపాతములు చాలగలవు. అహోబలనారసింహస్తుత్యాత్మకములైన గేయము లందున్నవి. కర్త పేరిందుగాన రాదు. ఇందలి గ్రంథాంతరములను డి. నెం 127 రున జూచునది.

No. 2536. జాతిస్వర సాహిత్యములు.

JĀTISVARASĀHITYAMULU.

Substance, paper. Size, 11¼ × 7⅞ inches. Pages, 10. Lines, 14 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good.

Begins on fol. 175-*a* of the MS. described under D. No. 388.

Complete.

Contains twenty songs.

Written by Kuppaiya and Śēṣayya at the instance of Mr. Brown.

Beginning :

రామచంద్రం రాజీవాక్షం శ్యామలాంగం శాశ్వత కీర్తిం
కోమలహస్తం కోసలరాజం మానుకహృత్క మలాగారం తం

మారుతియుక్తం ధీమంతం మానితభక్తం శ్రీమంతం.
కౌమారవరం గురుగుహమిత్రం శ్యామలగాత్రం
సారసనేత్రం కోమలపల్లవ పాదం మోదం
కామగురుః సీతారామం కౌస్తుభ భూషం ఖండేహం.

End :

రారాసామిగా వలచి నే వచ్చినను రచ్చలేలర
నేరమేమిరా యిప్పుడు నన్నేలుకోర నేనేమినేతు॥
మారుని శరమ్ములకు ముచ్చటికిని తాళగనులేరా,
గారముతో నవుదుటు గబ్బి గుబ్బలలమి,
సారెకును నన్ను రతుల చక్కగాను
యేలుకొని వెరని పద్దులు నాతోనువద్దు
చాలించరా ముద్దు శ్రీరంగనాథ ॥౨౦॥

గ్రంథాంతమందీ వ్రాతగలదు —

"1833 వ సంవత్సరం చిత్రినెల మహారాజ రాజశ్రీ బ్రౌణ్ దొరవారికి చిత్తూరిలో వుండే కుప్పయ్య శేషయ్య వ్రాసియిచ్చిన జాతిస్వరముల సాహిత్యములు॥ నందన సంవత్సరం చిత్రినెల॥"

(వి-వి.)—

సమగ్రము. వ్రాతమంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

బ్రౌనుదొరగారి కోరికపై చిత్తూరిలో, కుప్పయ్య, శేషయ్య అనువారు వ్రాసియిచ్చిన గేయములు. ఇరువది యెందుగలవు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 388 రున జూచునది.

No. 2537. పాటలు.

PĀṬALU.

Substance, palm-leaf. Size, 15⅞ × 1⅛ inches. Pages, 13. Lines, 7 on a page. Character, Telugu. Conditon. slightly injured. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 36-*a* of the MS. described under D. No. 1399.

Incomplete.

Contains miscellaneous songs and verses.

Beginning :

రామ త్రిభువనధామ మంగళనామ రఘుకులసోమ
సుగుణరామ విజయాభిరామ దశరథరామ
మేల్కొనవె ॥హరిహరి రామ॥

End :

నల్లనివాడె తుమ్మెద రేపల్లెనాడు వాడె తుమ్మెద

* * * *

దశరూ ... గలవాడె తుమ్మెద నందితవద నూడెతుమ్మెద ....

నల్లనివాడె తుమ్మెద రేపల్లెనాడు వాడె తుమ్మెద.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాతమంచిదే. తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతము లున్నవి.

మేలుకొలుపు పాటలు, లాలిపాటలు, కొన్ని చాటు పద్యములు నిందుగలవు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1399 రున జూచునది.

No. 2538. తాళలక్షణము (సటీకము)

TĀḶALAKṢAṆAMU (WITH MEANING).

Substance, palm-leaf Size, 16½ × 1¼ inches. Pages, 15. Lines, 7 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good.

Begins on fol. 1-*a*. The other work herein is Mṛdaṅgalakṣaṇamu 8-B.

Incomplete.

Similar to the work described under No. 12996 of Skt. Des. Catl. Vol. 23.

Beginning :

శ్లో॥ ధ్రువోమఠ్యో రూపకశ్చ ఝంపస్త్రిపుట వివచ ।

అటతాళైక తాళశ్చ సప్తతాళాః ప్రకీర్తితాః ॥

టీ. క॥ ధ్రువం, మఠ్యం, రూపకం, ఝంపె, త్రిపుట, అటతాళం, ఏకతాళం, యివి సుళాదిసప్త తాళాలు.

End :

వినాయకతాళం.

శ్లో॥ గగగాల లఘూశ్చైవ గల లాఘసమన్వితం ।

సర్వ విఘ్నేపి శాంతత్వం భవేత్తాళం వినాయకం ॥

సింహనందనదరువు—

కలికి గగలవలగ ధృతకవగగలప గలల కవదములగతులలోనా ।

వెలయుచు తాళములాౖరై । మెలగెడిదేమిచెలీ । అలివేణి చతురతాళిజ్ఞులగులవారు తలపలపలరు క్రమము లెంతయు, చోద్యములుగాగదలచి మదిని । చెలగి ఉత్తర రంగశాలి సత్కృపనంజేసిన నగవే మిర వంగలి పురి భీమేశా॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత మంచిది. తప్పులు లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు. ఇది సంస్కృతము డి. నెం 12996 రున వర్ణితమయిన గ్రంథము బోలినదే.

ఇందలి గ్రంథాంతరము—8-*b* మృదంగ లక్షణము.

No. 2539. తాళవిషయము.

TĀḶAVIṢAYAMU.

Substance, palm-leaf. Size, 18 × 1⅜ inches. Pages, 65. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 1-*a* of the Ms. described under D. No. 2485.

Incomplete.

Contains Sanskrit verses about Tāla from ancient works on music with Telugu meaning.

Beginning :

భరతలక్షణము—

శ్లో. భకారేణోచ్యతే భావో రాగో రేఫేణ వర్ణితః ।
తకారేణోచ్యతే తాళో భరతాద్యవిచక్షణైః ॥

టీక. భకారంచాత భావాధ్యాయమున్ను, రకారంచాత రాగాధ్యాయమున్ను, తకారంచాత తాళాధ్యాయమున్ను భావాధ్యాయ రాగాధ్యాయ తాళాధ్యాయములతో కూడుకున్నవి. గనుక భరతమనిపించు కొనును.

తాళం పుట్టిన క్రమం—

శ్లో. తకారశ్శంకరః ప్రోక్తః లకారశ్శక్తిరుచ్యతే ।
శివశక్తి సమాయోగాత్తాళ మిత్యభిధీయతే ॥

టీక. తకారం శంకరుని యుచ్చారణవల్లను పుట్టెను. లకారం పార్వతీదేవి యుచ్చారణ వల్ల పుట్టెను. ఈ రెండు అక్షరాలున్ను శివశక్తి సమాయోగమైనది గనుక తాళమని పుట్టెను.

* * * *

డోలు వీరణము పుట్టిన క్రమము.

* * * *

క. నిడుపుపిడి వెలితి మూరెడు
వెడలుపు జేనెడును రెండు వ్రేళ్ల ప్రమాణం
బిడి వేగిస కట్టుజతన
ముడుగకమ (మృ) ల్లింగమట్టు లొనరింపదగున్॥

క. ఒనరించి దానికిరుగడ
లను తీక్ష్ణాంశు హిమకరుల లాగున కన్నుల్
గొనకొని కూర్పగ వలయున్.
పెనుపగు మేషాజినమున పృథువర్తులముల్॥

* * * *

గీ. చిరుతపది యంగుళములు నాచేత నొప్పు
చుండు ఖట్వాంగములబోలె నంచవలయు
కప్పగా నీలిగుడ్డయొక్కటి యిడవలె
నాదు చర్మాంబరము సాటియై దృఢముంగ॥

* * * *

క. అని చెప్పి మఱియు హరుడి
ట్లను నాతనితోడ వింటి వస్త్రరూపం
బనదగు డోలు విధంబిక
విను గౌరీ రూపమైన వీరణము నొగిన్॥

End :

తం(త్రిమానశినాక్షి దెల్పునా । మది మెచ్చగాను ।
భగణము కాకపసంబుగల తెలుంగు, కలికినట
నల సొంపుగగల ముద్రిక మధ్యమని ప్రేమచెలంగు
తాం(తక తద్ధింద । తధింద్ధతాం । తద్దింద ।
తాంకిట్తక తద్దింద, కిట్తకతద్దింద । కిట్తకతద్దింద తాంతద్ధీ ॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంతమంచిది. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు, ప్రాచీన సంస్కృత సంగీత గ్రంథములలోని తాళవిషయక శ్లోకములును, వానికి తెనుగు టీకయు, లోకవాడుకలోని డోలు, వీరణము, మొదలగువాని గూర్చిన కొన్ని యాంధ్ర పద్యములును, నృత్యోపయోగియగు తాళక్రమమును, వాని కాంధ్ర మహారాష్ట్ర గేయోదాహరణములును జెప్పబడినవి.

ఇందలి గ్రంథాంతరమును డి. నెం. 2485 రున జూచునది.

No. 2540. తాళవిషయము.

TĀḶAVIṢAYAMU.

Substance, paper. Size, $7\frac{3}{4} \times 5\frac{1}{2}$ inches. Pages, 63. Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good.

Incomplete.

Contains songs used in dancing. They are written in the form of eulogy of Pratāpasimha Tulajēndra and Sarabhōji, the Mahrata kings of Tanjore.

Beginning :

ద్విజరాజశేఖర తాళం, చేరుమానం, అలరిప్పుత్రికాలం, ధీంధీంధీం, తద్ధిమిత్త కిట్టతక్కి తద్దంతాం తద్దిమిట్ట కిట్టతక్కిధి ।

త్రికాలం తీరుమానం—

తగ్గధిగెధి ఝంతా + తకధళంగు తకధికి తధింగెణతోం (౨).

తగ్గధి గెధిఝంతా + తకగెధి గెధిఝంతా । తకధళంగు తకధికి తధింగెణతోంఘదిగ్గి (3).

End :

ధరిధరిధరిత, ధ్ధణధణధణత, ధరిధరితధణ + ఝను ఝనుతధిమి । ధరితధణత । ఝనుధళంగు తకధితా । తైద త్తతా॥

దొరాదొరలు నిను । ధరారమణుడని, తరాతరముగను, బరాబరినిలిచి, సరాలు మేలగు । గురాలు కానుక, వరాలొసగుమీ, సరాన గైకొని, జిరాదొడిగి, అలతురాయి వెలయగ సురాధిపునిపలె, పురాధిపులు బహు । పరాకసిగొలువ । వరాళికుంతల మరాళగమనలు । సురాగమునశుభ । కరాయనుచు ।

కిటతక తద్ధణం । తద్ధణం । తత్తరికు । తత్తరికు । తకధికుకు ।

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంతమంచిది. తప్పులుగలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు నాట్యోపయోగియగు తాళవిషయము శబ్దోదాహరణ గేయ సహితముగాకలదు. ఉదాహరణ గేయములలో తంజాపురము నేలిన మహారాష్ట్ర రాజులగు ప్రతాపసింహుడు, తులజేంద్రుడు, శరభోజి వీరి గుణ సంకీర్తనముగలవి కలవు.

No. 2541. తోటవారివచనములు

TŌTAVĀRIVACANAMULU.

Substance, palm-leaf. Size, 16½ × 1⅝ inches. Pages, 55. Lines, 11 on a page. Character, Telugu. Condition, fair. Appearance old. Mode of writing, fair.

Complete.

Contains songs written by the disciples of Tōṭa Gajēndra, a rājayōgi, bearing on the greatness of their master and of the Yōga philosophy.

Beginning :

సేవింతు నిను సదా శ్రీరామ చంద్రా
సర్వజ్ఞ పరమాత్మ సామి గజేంద్రా !
భావభావాతీత భవదూరమర్మోహ
పాశవిచ్ఛేదక ప్రమద ప్రదాయా
మాయాంధకార సన్మార్తాండ మానీంద్ర
సేవితతపశ్చరణ శివయోగనిపుణా॥ సేవింతు ॥ (౧)
విమల ఆత్మజ్ఞాన విస్తార వేదాంత
వేద్య బ్రహ్మానంద విబుధ సంసేవ్యా
చారు తారకలక్ష్య ఘోరదుర్గుణజాల
దూర నిర్మల దేహ దురిత సంహరణా॥ సేవింతు ॥ (౨)
త్రివిధదీక్షోద్ధార సవిశేషసన్మార్గ
నిరతనిత్యానంద పరమ యోగీంద్రా
మోక్ష లక్ష్మీవివాహ మోదితయశోద్ధార
ఆవృతసమస్త భువనాధార వీరా॥ సేవింతు ॥ (౩)
పరమపురుషోదిత ప్రకటోపనిషదర్థ
గీతార్థ సంగ్రహ భూతగుణహరణా
హైరణ్యకోశ సుఖాసీన పరమాత్మ
గుణలక్ష్య స్వానుభవగూఢ ప్రకాశా॥ సేవింతు ॥ (౪)
వైశ్వానరేందు దివాకరత్రయ మధ్య
నాడీమార్గ విహార నాదస్వరూపా !
చారుఖేచరి ముద్రధార అఖండపరమానంద
శ్రీతోట గజేంద్ర శివహరిముకుందా !

* * * *

End :

రాజయోగ సార్వభౌమ రామ మంగళం
నిగమమధ్యవర్తితాయ నిత్యసత్య స్వరూపాయ
నర్తిత శ్రీమోక్షలక్ష్మీ నాయకనారాయణాయ॥ రాజయోగ ॥ (౧)
విశ్వంభరాధారణాయ విశ్వామిత్రపోషణాయ
విశ్వంభరా తనయా ప్రియశశ్వత్కీర్తి ఫలదాయ॥ రాజయోగ ॥ (౨)

* * * *

మూటువెనున్న నుంచి పాటుకాద్రిపైకి నేగి
తోట గజేంద్రునిగొల్చి తేటగదా సోదరాయ
రాజయోగసార్వభౌమ రామ మంగళం॥ ॥ ౭ ॥ ౧౨౦ ॥

(ఐ-వి.)—

సమగ్రము. వ్రాతమంచిది. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

తోట గజేంద్రుడను పేరుగల యొక రాజయోగి శిష్యులు ఆయనపేర స్తోత్రరూపముగాను, యోగవేదాంత విషయనిబోధక రూపముగాను రచియించిన గేయములివి. ఈ గేయములను పూర్తితో నిక్కడనున్నవి. రచయిత పేరు తెలియరాదు.

No. 2542. త్రిపురసంహారము.

TRIPURA SAMHĀRAMU.

Substance, palm-leaf. Size, $14\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages 3. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 71*a* of the Ms. described under D. No. 1398.

Complete.

Written in Sisa metre. This describes the story of the destruction of the three cities by God Śiva. The name of the author is not known.

Beginning :

శ్రీశైల లింగ మీచరితా కథామృతము
జీవనం బహుజన్మపావనంబు
సంగీత సాహిత్య సకల విద్యలగురువు
గణనాయకుని మదిగని భజింతు
కావ్యఛందంబులు గణపద్ధతులు తెలియ
వ్యాసాదిమునుల కెల్లనూ, ప్రొక్కెద కాళి
దాసాది కవుల కెల్లను ?
త్రిపురసంహారంబు తెనుగున రచియింతు
వినయముగ సుజనులకు విన్నవింతు
త్రిపుర దనుజులు ముగురు త్రిభువనంబులయందు
త్రిదశులనందఱ గలయదఱిమి
యలమితో దనుజులు యేచివున్నారని
సురలూరజతాద్రికేగిరీ భయమందినుని
వరులూ మొరబెట్టసాగిరీ ?

End :

పురములపైదృష్టి పూర్ణాహుతిగబెట్టి
శరము సంధించెనా శంకరుండు
పిడుగుల పగిదిక్రైవడి నేసె బాణముల్
నేలపై పురములు గూలిపడియె

శరములు కరములు శిఖులమై తురుములై
హతమైరి దనుజులెల్లను.
దేవతలెల్ల జతలై రెప్పటివలెను
పురహరుండేతని పురుషోత్తముడు పిల్చి
జయభేరి వేయించె జగతిమెచ్చయ
తలచిన కార్యంబు తక్షణములోనాయె
తేరుమరలింపుమని తెలియబలికె
కైలాసగిరి త్రోవకై చనిరిసురలెల్ల
యాలలూ బాడూచు నడచిరీ
రాతిరి శివునిజోలలు బాడూచామనిరి (౧౦)

(వి-వి॰)—

సమగ్రము. వ్రాతచుంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథ పాతములు లేవు. శివుడు త్రిపురములను జయించిన కథ సీసార్థములుగా రచియింపబడినది. కర్తపేరెఱుగ రాదు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1398 రున జూచునది.

No. 2543. పదములు.

PADAMULU.

Substance, paper. Size, $7\frac{7}{8} \times 5\frac{1}{8}$ inches. Pages 109. Lines, 23 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair,

Begins on fol. 3*b* of the Ms. described under D. No. 1304.

Complete.

Contains erotic, humourous and philosophical songs, known as "Vēnugōpāla-padamulu" "Kastūriraṅgapadamulu, etc."

Beginning :

సౌరాష్ట్రి రాగం.

రచ్చసేయ వద్దుర ఓరయ్యలు, ర॥ కచ్చియువరంగేంద్ర నీ ముచ్చటలెల్ల యీడేర్చగదరా ! పట్టపగలే వచ్చి బలిమి పైటకొంగుబట్టి యీడ్చి యిట్లారట్టు సేతుర, చుట్టపక్కాలు చూచితే యిపుడు నాగుట్టెల్ల బయలయ్యె గోలయ్యెగదరా, చెల్లబో యిదేటి చెల్లరు నామీద, జల్లుజల్లుమనరా చనుమొన నొక్కకురా । నీకు మ్రొక్కేను రంగేంద్ర యీ బాగాలిపుడు యిమ్మగదరా, భావజు కేళికె పైకొంటే నేమాయె, వేవేగ చెల్లించి విడువిడు ఈ వేళ.

* * * *

End :

ధన్యాసి రాగం.

అద్దె కొంపవంటిది యీ దేహం బనిత్య మేమనసా । మిద్దెమీదిపరుగులు రెన్నాళ్లనుమీ వేణుగోపాలుని సాక్షిగ పువ్వువంటిది యవ్వనమనగా పొంగకే మనసా । నశ్వగాదు సిరులు మెఱుపువంటివి నమ్మకు మేమనసా !

బండెగొడ్ల వంటిది సంసారము భ్రమయకు వేమనసా, ఎందరున్న నడుమంత్రమె జీవన కెవరు తెరువుమనసా,

పతితపావనుని పదపంకజములు పట్టివేయుమనసా, మతిని వేణుగోపాలుని నామము మరువకేమనసా

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతమంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

వేణుగోపాల పదములు, కస్తూరి రంగ పదములు మొదలుగా పలువురు రచించిన పదములు, శృంగార హాస్య వేదాంత విషయములవి యిందుగలవు.

No. 2544. పిడుపర్తివారి వచనములు.

PIḌUPARTIVĀRIVACANAMULU.

Substance, paper. Size, 12⅛ × 7⅞ inches. Pages 11. Lines, 16 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 78*a* of the Ms. described under D. No. 1801.

Incomplete.

Songs on Saivism, addressed to Piḍuparti Mallikārjuna Śvāmi.

Beginning :

ఎలాగు పూజశాయను ॥పు॥
యేలాగు పూజశాయ యిష్టలింగ క్రియానేటి
శిలైయుండి పూజశాయకిమానరాదు ॥

* * * *

కరమూన జిక్కి దేహం కరణేంద్రియా ప్రా
ణాది పరహితమైన పిడుపర్తి గురుదేవుడైన!
గురుమల్లికార్జున సద్గురు డల్లమాప్రభువు
మరి యొక్కరున్నారా చిన్మయమూ అద్వ
యమూ। తానిరాశ్రయమూ।

End :

శివ శివ యనియేటిమంత్రము జిహ్వకు జతపడజేశేదెన్నటికో,
శివలాంఛనులకు శరణార్థనియేటి సమరసదెలశేదెన్నటికో ॥పల్లవి॥

* * * *

ఆది నిశ్చల నాదములోపల మోదము చెందేదెన్నటికో,
ఆదినిబాయక పిడుపర్తిగురు పాదమున మ్మేదెన్నటికో ॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాతతిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్యగ్రంథ పాతములు లేవు.

ఇందలి గేయములు శైవవేదాంత విషయకములు. పిడుపర్తి మల్లికార్జున గురునికంకితము లైయున్నవి. కర్తపేరెఱుగరాదు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1801 లున జూచునది.

No. 2545. పెండ్లి పాటలు.

PENDḶI PĀṬALU.

Substance, palm-leaf. Size, 16 × 1½ inches. Pages 6. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, not good.

Begins on fol. 60*a* of the Ms. described under D. No. 2041.

Complete.

Songs sung on marriage occasions.

Beginning :

శ్రీ శివా సిరులీరా శృంగారా శేఖరా
కాశీ శ్రీ విశ్వేశా కరుణా జూడారా ॥పల్లవి॥
గిరిరాజానగమున హరుని పెండ్లికి ఇపుడు
నిరతముగా నలుగులను నెలయగ బెట్టించె ॥ ౧
అందముగా పసుపులను పొందుగనూ పూజించీ
సుందరులూ పాడుచునూ సుదతులు దెత్తూరు ॥ ౨
బంగారూ పళ్లెముల అంగనలూ పసుపుంచి
పొంగుచునూ దెత్తూరు రంగుమీఅగను ॥ ౩
జమదగ్ని వసిష్ఠూజాబాలీ గౌతములూ
కపులజూడూ అమరులూనూ క్రమముగ వత్తూరు ॥ ౪
ముత్యాలాఅరుగులపై మోదముతో దేవతలూ
నిత్యావైభవములను నిండిరి యంతటనూ ॥ ౫
రత్నాలా పీటలపై రమణులూ పాడగనూ
పత్నితోడుత శివుడూ బాగుగ గూర్చుండ్యా ॥ ౬
చెలులూ అందరుగూడి చెలగుచు వేడుకనుగని
వెలయగ దంపతలకునూ నలుగూ బెట్టింత్రూ ॥ ౭

End :

వినవె పార్వతిదేవి వేదాంతనిలయా
దినము వేడెద మిత్ర్యా దిక్కులను వెలయా
సనకాది దేవతలు సన్నుతులు సేయ
కనుగొంటి నీ వేళ కన్నులను వెలయ
సిరులు నాకొసగవే శ్రీ శివుని కొమ్మా
అరుదైన పూబోణి ఔనే మాయమ్మా
నిరతముగ నామదిని నిలువవే బొమ్మా
వరములీయవె నాకు వాలీశుకొమ్మా ?

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యగ్రంథ పాతములు గలవు.
నలుగుపాట, తలుపులుదగ్గిరపాట, పెండ్లి మంగళ హారతులిందు గలవు
ఇందలి గ్రంథాంతరములను డి నెం 2041 దున జూచునది.

No. 2546. బసవన పెండ్లి పాటలు.

BASAVANAPENḌḶIPĀṬALU.

Substance, palm-leaf. Size, 8 × 1⅛ inches. Pages 10. Lines, 5 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, old. Mode of writing, fair.

Incomplete.

The marriage of Basvēśvara is described in this song. It is usually sung by Śaivas on marriage occasions.

Beginning :

మంగాళా సూత్రమ్మాను సువాకూ గట్టే
అంతటా బసవయ్యా యింటీయూందానూ
కంతూసంహరు జూడాసంతోషాముననూ
ఆహారావీధిని అంతాతా గూడీ
శంభుండూయే గంగాశరణూ చేసిననూ
అమ్మా దీవించూనూసమ్మతీ సుతునీ
మమ్మూ బోలుండూడీ మహిమీదా ననుచూ
కరుణా దీవించీ యూ కైలాసామునకూ
కరకంఠూతో గూడీ గౌరితా నేగే
ఇఘుపాన్పుమీద
ఇంతూలెల్లా గూడీ అంతా కాంతకుని

*   *   *   *

ఇది అలివేణి పాట

కుటిలకుంతల లెల్లా కోరీనుతియింప
ఇటురమ్మా అలివేణీ పటుభక్తిమీద
కుంభేశా లింగా మాగురుమూర్తి యనుచూ
శంభునికీ బసవయ్యా శరణూచేసిననూ
తిన్నెమీదానున్నా దేవునీ జూపా
దీనామందారా వోదేవా దేవుండా
కైలాసాపతి భద్రా కాళి ప్రాణేశా
కాలాసంహారనిత్యా కళ్యాణా యీశ
(ఒక ఆకు పోయినది.)

End :

......క్కూవాయే నీకూ దిక్కూనీదూడు
అని చెప్పీసంగయ్యా యెప్పాటీవలెనే
చరలింగామైయుండే జగమెల్లా జాడ
తరుణీ నిచ్చిన కోకా కరకంటూకిచ్చి
పరమేశూ మెప్పించీ రరుదూగా తల్లి

ఎంతాటివాడమ్మా యీబసవరాజు
ఇంతితో శివునీ మెప్పించే తాననుచూ
ఋూడు సంధ్యాల గురుమూర్తి గొల్చుచునూ
పోడిమితోదిన మూలూపుచ్చూచూ నుండె.

(వి-వి.)—

అసమగ్రము. ఆదిని అయిదాకులు తునా తునకలైయున్నవి 11 సంఖ్యగల యాకుకూడ పోయినది. వ్రాంత యంతమంచిదిగాదు. తప్పులంతగాలేవు. శైథిల్య గ్రంథపాతములు చాలాఁ గలవు.

శైవుల యిండ్లలో పెండిల్లి సందర్భమున పాడబడు పెండ్లిపాట యిది. బసవేశ్వరుని పెండ్లి ముచ్చటపాటగానిది కలదు. ఉన్నభాగములో 'పాన్పు' అలివేణి, 'నివ్వాళి' పట్లుగలవు.

No. 2547. బాలనాగమ్మ కథ.

BĀLANĀGAMMA KATHA.

Substance, paper. Size, 12 × 9½ inches. Pages, 324. Lines 20 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 99*a* of the Ms. described under D. No. 2518.

Complete.

A popular ballad written in Colloquial Telugu, the story of which is as follows :— Bālanāgamma, daughter of Bhojaraju married Kāryavaddirāju, son of Pānuganṭi Rāmavaddiraju. When Bālanāgamma was pregnant Kāryavaddirāju went on a military expedition against Gaṇḍikōṭa. Bālanāgamma gave birth to Bālavaddirāju and seven days after that a magician called Nāgaḷḷapūḍi Fakir took her away and kept her in prison by magical means. After some years Bālavaddirāju came to know of this killed the Fakir and set his mother free. The name of the author is not known.

Beginning :

కాశికీ పడమర మున్నూరామడా
భూమికే భూచక్రపట్నమేమీ
పట్నంయేలే నవా భోజరాజూ
భోజరాజు వర భోజ రాజేమీ
కుంబిణి దుర్గా మేలుతున్నదేమీ
అంత రాజుకిల్లాలు లక్షిమీ
సత్యమైన భూలక్ష్మీదేవమ్మా
సంతులేక భూలక్ష్మీ మమ్మలారా
నొయ్యరాని నోమూలు నోమేనూ ॥ తంధానతానె ॥
పట్టరానినో వ్రతములు పట్టేనూ
ఆకల్లా ప్రతిగనోమెనూ
కాశితీర్థమే గంగకునోమేనూ ॥ తంధానతానె ॥

గంగతీర్థమే కాశికినో మేనూ
అందునాసంతు అందదాయెనేమీ ॥ తంధానతానె ॥
పెళ్లిళ్లు లేని పేద బ్రాహ్మలాకూ
పెండ్లిండ్లు సేయించె నమ్మగారా
వడుగులు లేని పేద బ్రాహ్మలాకూ ॥ తంధానతానె ॥
వడుగులైన చేయించే లక్ష్మీమీ !

* * * *

End :

గండికోట భూములకు ఆరుగురు రాజులు వెళ్లినారు, భూచక్ర పట్నానికి కార్యవద్ది రాజు వెళ్లెను, బాలరాజు అత్తవారు అరణం యిచ్చిన ఆరు పట్నాలకు రాజ్యంచెయ్యవారు సుఖోపాయంగా రాజ్యం చేస్తూవున్నారు. శ్రీ మన్నారాయణమూర్తి సహాయం అయివున్నాడు గనుక బాల నాగమ్మ చరిత్ర విన్నవారికి తొలగు దోషములు కలుగు భాగ్యములు. మేలు. మేలు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత(తిన్నది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథ పాతములు లేవు.

భూచక్రపట్టణపు రాజగు భోజరాజు కూతురు బాలనాగమ్మ (కథా నాయిక). పానుగంటిరామ వద్దిరాజు కుమారుడు కార్యవద్దిరాజు ఈమె భర్త. ఈమె కుమారుడు బాలవద్దిరాజు.

కార్యవద్దిరాజు (కథా నాయిక భర్త) తన భార్య గర్భవతియై యుండగా గండికోటమీదికి దండెత్తి వెళ్లెను. బాలవద్దిరాజును ప్రసవించిన 7 దినములకు, నాగల్లపూడి ఫకీరుడనువాడు మాయోపాయములచేత బాలనాగమ్మను చెరబెట్టెను. కొంతకాలము గడచిన పిదప కఱ్ఱవాడైన బాలవద్దికి వృత్తాంతము తెలిసెను. ఆ బాలవద్దిరాజు సాహసమున నాఫకీరుని జంపి చెరనుండి తన తల్లిని విడిపించెనను నితి వృత్తముగల కథ గేయ రూపమున నిందుగలదు. 'తంధానతానె' అను ఊతపదము గల యీ గేయము వాడుక భాషలోనున్నది. కర్తపేరిందు గానరాదు.

No. 2548. బాలనాగమ్మ కథ.

BĀLANĀGAMMA KATHA.

Substance, paper. Size, $13\frac{1}{4} \times 9\frac{1}{2}$ inches. Pages 323. Lines, 20 and 21 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good.

Begins on fol. 95*a* of the Ms. described under D. No. 2519.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత మంచిది. తప్పులు చాల గలవు. శైథిల్య గ్రంథపాతము లున్నవి. పూర్వమువోలె.

ఇందలి గ్రంథాంతరమును డి. నెం 2519 రున జూచునది.

No. 2549. బాలవిక్రమార్కుని కథ.

BĀLAVIKRAMĀRKUNI KATHA.

Substance, paper. Size, 12⅜ × 8 inches. Pages 16. Lines, 24 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good.

Begins on fol. 91*a* of the Ms. described under D. No. 162.

Complete.

Describes how Bālavikramārka, son of King Balabhadra married with effort Maddirēni daughter of King Dēvēndragiri of Mailāpuri.

Beginning :

శరణు శరణు ఓ రామ శరణయ్యా రామా, ఆ. ఆ.
మేలుకో మేలుకో అక్కనలగంగ
ఇంతంత నీబొజ్జ యిత్తళిజలపోతా
కాసంత నీబొజ్జ కంచుజలపోతా
నీబొజ్జ కేమేమి ఆరగింపులోయి యినాయకా
కొండనెల్లికూర గోవులమజ్జిగ నేట్టుగల్ల టెంకాయ
నెయ్యి నీ కారగింపులు అక్కనల గంగా.

*　　*　　*　　*

ఈటికి పాయక పంౘ్రడెండామడ బలభద్రరాజు పెడ్లాము చుక్కల సూర్యకాంతి. ఆ చుక్కల సూర్యకాంతికి ముగ్గురు కొమాళ్లు, చిన్నవాడి పేరు చిన సోమి నాయుడు, పెదోడ్డి పేరు పెద సోమి నాయుడు, కడగోటివాడి పేరు బాలవిక్రమార్కుడు. ఆ. ఆ.

End :

అపుడు ఆ దేవేంద్రగిరి రాజు తన కూతురిని చల్లంగా మేడకు పొమ్మని పంపించినాడు. పంపించితే ఆ మగువా మద్దిరేని మేడకు వచ్చి తనకైనా ముందుగా వచ్చి మేడపై పండుకొన్న బాల విక్రమార్కుణ్ణి చూచి మా తండ్రిగారికి తెలిసిపోయెను పోదాము పదమనెను ॥ మగువా మద్దిరేని..ఆ.

*　　*　　*　　*

అత్రెగమందు మగువా మద్దిరేని తల్లితండ్రికి కబురుచెప్పి పంపిస్తే వాండ్లు వచ్చి ఆచ్చిరీకంబడి నీవు యేమిటికి వచ్చినావని బాలావిక్రమార్కుని అడగా మగువా మద్దిరేన్ని పెండ్లిచేసుకోను వచ్చినానని అంటే ఆ వారతంకులు రావయ్యా బాలవిక్రమార్కుడా యింతలోమాత్రానికి మగువా మద్దిరేనికి యింత శ్రమ పెట్టిస్తివా యిట్లావాడవు కాంగానే మాకంటికి అగుపడకపోతివి. మహాసమర్థుడు తోడ తట్టు? కేకవేసి అల్లుని తొడమీద కూర్చుండబెట్టుకుని వక చిన్నది ముద్దుపెట్టుకుని బందుగులను పిలిపించి ఆకాశమంత అరుగువేయించి భూమిదేవంత సత్రం బెట్టించి కురుచని ముత్యాలు తల్రబాలు పోసి కూరిచిన ముత్యాలు తోరణాలుకట్టి పెండ్లిచేయించెను. ఆ- అంతకంటెను యేలే రాజ్యములో సగము ఇచ్చి మంది మార్బలము యిచ్చి సల్లంగా మగువా మద్దిరేని బాలా విక్రమార్కుని యిద్దరని వారి పట్నానికి పంపిరి అపుడూ ఆ-ఆ. అపుడు వారిద్దరు చల్లంగా రాజ్యమేలుతూవుండిరి.

॥ఇది బాలా విక్రమార్కుడి పెండ్లికత సంపూర్ణం॥

(వి-వి.)—

సప్రగము. వ్రాంత బాగుగా నున్నది. తప్పులు చాలాగా నున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

బలభద్రరాజు తృతీయకుమారుఁడగు బాల విక్రమార్కుఁ డతిప్రయాసమున మైలాపురాధిపుఁడగు దేవేంద్రగిరి రాజు కొమార్తెయైన మగువ మద్దిరేనిని వివాహమాడు కథ యిందు వర్ణితము. ఈ కథ కల్పితము గాఁబోలును ఇది చదువురాని కాపువాఁ డొకఁడు పాడు పాట ననుసరించి 1843 వ సం॥ ఆగస్టు 17 వ తేదిని వ్రాయఁబడినట్లు బ్రౌను దొరగారు వ్రాసిరి.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 162 రున జూచునది.

No. 2550. బొబ్బిలి కథ.

BOBBILI KATHA.

Substance, paper. Size, $12\frac{3}{8} \times 8\frac{1}{2}$ inches. Pages, 122. Lines, 21 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, very good.

Begins on fol. 60*a* of the Ms. described under D. No. 697.

Complete.

A ballad in Colloquial Telugu describing the battle between Rangārāyuḍu, Ruler of Bobbili and Bussy, the French General in which Rangārāyuḍu Perished. The author is Peddāḍa Mallēśamu.

The following note of Mr. Brown appears on a fly leaf in the beginning of the work :—

"The following three tales, viz. :—
Bobbili Catha.
Comara Ramudi Catha.
Camamma Catha.

"are popular Ballads or Histories, which are usually prescribed by oral recitation "alone : but meeting with one of the wandering minstrels who subsist by these "recitations. I employed him for about a month to recite all the Ballads he knew "and these were written down his dictation.

" The town of Bobbili is a little to the North-west of Chicacole : and the sad "tale he told is mentioned by Orme in his history

Beginning :

వినుడి బొబ్బిలివారి వృత్తాంతమెల్ల భళీభళీ
రావువంశంబున రంగరా వుదయించెను భళీభళీ
రంగారాయడు వెంగళ రాయడు అన్నతమ్ములున్న భళీభళీ
అతివీరశౌర్యులున్న అన్నపోటు తమ్ముడు భళీభళీ
తమ్ముడిపోటు అన్నకూడా మెచ్చనివారు బొబ్బిలి
వారు ఆలాగంటి బొబ్బిలివారిమీద నవలక్ష
కళింగభూమి యేలేవాడు కళింగభూపతి

* * * *

రంగారావును సాధించలేక సీమనున్న పరాసుల
తుకట్టుకుని * * *

హైదరుజంగు ఆసీనల్లి గోరుంధోర
మొదలైనవారిని యెత్తుకట్టుకొని మొవానులు
వున్నబొబ్బిలి మీదికి దండుతర్లేను

బెజవాడ కథాక్రమం బెట్టిదనిన పాల్గుణ బ ౧౧ నాడు బొబ్బిలివారు స్త్రీలు పురుషులు మరణాలవుతూవున్నారు ఎటువలెను.

పాచ్ఛాయీ పరమానా అందీ పరానులాబూసీ
గోలకొండ నవాబుదగ్గఱ పరనూనందేను
కళింగరాజ్యం కటకందాకా బూసికి అమలాయె
సికాకొళమే సింధుకటకమే బూసికి అమలాయె

End :

బొబ్బిలిదీసిన వృత్తాంతామూ చెప్పినాడు బూసీ
రాజుచచ్చినా కబురు చెప్పెను నవాబువారికీ
ఈ మాటవింటనే కోపమొచ్చెనూ నవాబువారికి
నేనూ విజేనగరమూ కొట్టునుంటెనూ బొబ్బిలి కోట్యావా
పాపం పుణ్యం యెరుగనిబూసీ అమలుమారిపోయె
పుల్చేరికి ప్రవేశించెనూ బూసీదొరగారూ
పెద్దాడ నాగేశంకొడుకు మల్లేశంతాను
మల్లేశం జెప్పిన కథవినుడి ....

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

బొబ్బిలి ప్రభుకయిన రంగారాయడు ఫ్రెంచిదొరయగు బుస్సీతో యుద్ధముచేసి మడియు కథ యిందుగలదు. ఇది జంగముపాటగా పెద్దాడ మల్లేశము కవిచే రచియింపఁబడినది. ఈ కథగల పద్య కావ్యమును డి. నెం 2639 రున జూచునది.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 697 రున జూచునది.

No. 2551. బొబ్బిలి కథ.

BOBBILI KATHA.

Substance, paper. Size, $14\frac{1}{8} \times 10\frac{1}{4}$ inches. Pages 119. Lines, 24 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, old. Mode of writing, good.

Begins on fol. 1*a* of the Ms. described under D. No. 2502.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు చాల గలవు. ఇది డి. నెం 2550 రు ప్రతికి మాతృక.

పూర్వమువోలె

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 2502 రున జూచునది.

No. 2552. భజన కీర్తనలు.

BHAJANA KĪRTANALU.

Substance, palm-leaf. Size, 16 × $1\frac{1}{4}$ inches. Pages 2. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good.

Begins on fol. 24*a* of the Ms. described under D. No. 1355.

Incomplete.

Devotional songs sung at prayers.

Beginning :

నిత్యానంద గోపాలా రామ నిత్యానంద గోపాలా రామా
సదానంద గోపాలా రామ దయానిధి గోపాలా రామా
గోపాలా రామా నిన్నెప్పొద్దునుతియింతు
చేకట్టి నన్నేలు ఈపాటినైనాను గోపాలా రామా.

పల్లవి

ఏది నీమహిమ ముందాదిలో జలనిధు లీదు
వాడవు శంకలేదు నీ కెంతైనాను గోపాలా రామా

End :

రంగైన మేటితురంగము నెక్కి చెలంగుదువట
నీ చెలంతు ? నేమనవచ్చు గోపాలరామ
నీసాటిగలరా విలాసా భద్రాచలవాసుడవై
రామదాసు నేలిన ముద్దు గోపాలా రామా
నిత్యానంద గోపాలా రామా సత్యానంద గోపాల రామా
సదానంద గోపాల రామ దయానిధి గోపాలా రామా!

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.
రామగోపాల విషయకమయిన భజనకీర్తన మిది.
ఇందలి గ్రంథాంతరమును డి. నెం 1355 చున జూచునది.

No. 2553. భజన కీర్తనలు.

BHAJANA KĪRTANALU.

Substance, palm-leaf. Size, $15\frac{1}{4}$ × $1\frac{1}{4}$ inches. Pages 15. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair.

Complete.

Devotional songs addressed to God Sri Rāma. Some of them are by Rāmadāsa of Bhadrādri.

Beginning :

పాహి రామప్రభో పాహి రామప్రభో
పాహి భద్రాద్రి వైదేహీ రామప్రభో !

శ్రీమన్మహాగుణ స్తోత్రసూర్తిరామ మీ
నామకీర్తనలు వర్ణింతు రామప్రభో !
సుందరాకార మన్మందిరోద్ధార సీ
తేందిరా సంయుతానంద రామప్రభో !
ఇందిరాహృదయ ముని బృంద గేహానివాస
కందర్పజనక గోవింద రామప్రభో !

End :

రామసుధామ బుధామరాగ నాపై
ప్రేమ యెందుకు లేదురా-రామ రామ
వేమారు వినయముతో నామానవి విన్నవించితె
తెలియవేమిరా రామ రాము
ప్రతిదిన ముదరపోషణము సేయుట దొడ్డ
వ్రతమని నమ్మితిరా రామా ! రామా !
సతమని మాయ సంసారమే నమ్మి దు
ర్గతినొంద పాలైతిరా .... రాము

*   *   *   *

ఎక్కడనున్నావో నామొరాలకించ
నింతపరాకేలరా రామ రామ
మీపాద సేవచేసిన జనములకెల్ల
పాపములంటవురా రామ రామ
తాపత్రయము చిక్కులు నివారణచేసి
దరిజేర్చగతినీవెకా రామ రామ
ఈపట్ల నెనరుంచి దయజూడకున్నానే
నెవరివాడనామురా రామ ! రామ !
ఆపద్బాంధవ భద్రాద్రీశ తుమ్మలచెర్వు
గోపాలుడ వీవకా రామసుధామ !

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

రామభజన కీర్తనలింప గలవు. అందుం గొన్ని భద్రాద్రి రామదాసుగారివి.

No. 2554. భజన కీర్తనలు.

BHAJANA KĪRTANALU.

Substance, paper. Size, 7⅝ × 6 inches. Pages 52. Lines, 14 and 15 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 87*a*, 122 and 134 of the Ms. described under D. No. 1414. Incomplete.

Contains devotional and philosophical songs taken from Guttenadīvirāmāyaṇa and Rāmadāsakīrtanalu.

Beginning :

కీర్తన

తల్లి పోతాము చాల దయ యుంచండీ మేము

మళ్లి జన్మాలకురాము మము దీవించండీ ॥తల్లి॥

బార్లుగట్టి భక్తావరులూ పాటలుపాడుచూ యూడు

యేర్లుగలసీనట్టివారి నెరిగీవేగముగా ॥తల్లి॥

సాహస మనేటి కత్తి చేతనేపట్టి, సర్వ

మోహపాశములన్నీని మొదటికే త్రుంచి ॥తల్లి॥

తారక మంత్ర పీయూష ధారలు గ్రోలుచు,

వేడ్కతో రామభద్రాచల పదమునే గంటి॥

తల్లి పోతాము చాల దయ యుంచండీ, మేము

మళ్లి జన్మాలకు రాము మము దీవించండీ॥

End :

Fol. 114.

కుదుపగ దనుజులు కుంభకర్ణునీ

నిదుర లేపి రపుడూ,

మదమున జెలగెడు మహిషమువలెనే

విదళించియు వాడూ

పదరక రావణ సీత నొసంగి బ్రతుకుమ నెన్నాడూ

అది గూడదు నీవరుగు మనంగా కదలి వచ్చినాడూ॥ ॥నడిచిరి॥

వనచరులని దానవులని తెలియక వడిసి మ్రింగునంతా

శంతను తోడుత వచ్చియు రామా

భద్రునిC దరిమెనుగా

అంతలోనే వనచరులు రాఘవుల

చెంత బారిపోగా

మంతున గుత్తెన దీవి పూను

మంతుని దొర యనగా

నడిచిరి లంకకు వడిగ వానరులు

జడియక చెలరేగి

* * * *

Fol. 122.

కందార్థం.—

కంజశరు డమ్మ చల్లని

రంజిత మధు దంతిమీద రణభేరి ఝణం

జంజం ఝుణ జంజం ఝుణ
జంజం ఝుణ యనుచు వెడలె జగతి వడంకగ॥

* * * *

Fol. 134.

చాలురా నీతోటి మేలు చాలురా కృష్ణయ్య,
స్త్రీలతో కూడుండవలసి, బాలకృష్ణావ
తార మెత్తి మూఁడున్న వార్ని దెచ్చి మేలుగా
ముంగిళ్ల వేసితివి॥

* * * *

వినరా సదానంద యోగీ, నీవు
విన నేర్తువని విన్నవింతు బైరాగీ
వినరా సదానంద యోగీ॥

End :

Fol. 140.

శ్రీరామ నాయక చిత్తములోపల
కోరి వేడెద ప్రోవరా

* * * *

ఇతర దైవముల వేడనురా గోకుల పాల
పతితూని కృప జూడ వేరా, రారా, ధీరా, వీరా
పతితపావన బిరుదు పద్మనాభ మీకు
గలుగ సతముగా మీ స్మరణచేతు
వ్రతములు సాధించ లేనూ, శ్రీరామ
నాయక చిత్తములోపల కోరి॥
ప్రాకటముగ నన్ను బ్రోవుమీ, పృథు, లాపురీశ
నీకు దాసుడ నుమ్మీ, రమ్మీ, నమ్మీ కొమ్మీ
నాకు దిక్కు-నీవె నుమ్మీ, నారదవందిత కృష్ణ
చేకొని ప్రోవుమీ నన్ను శ్రీహరీ పృథుల గోపాల
శ్రీరామ నాయక చిత్తములోపల కోరి వేడెద ప్రోవరా !

గ్రంథాంతమం దీ వ్రాఁత గలదు.—" సర్వధారి సంవత్సర జ్యేష్ఠము శు ౯ ల వరకు కీర్తనలు సంపూర్ణము ".

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

గుత్తెనదీవి రామాయణము, రామదాసు కీర్తనలు, తాడంకి వేంకటదాసు కీర్తనలు మొదలగు వానిలో నివి కొన్ని స్తోత్ర వేదాంత విషయకములైన కీర్తన లిందుఁ గలవు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1414 రున జూచునది.

No. 2555. భరతసార సంగ్రహము.

BHARATASĀRA SAṄGRAHAMU.

Substance, paper. Size, 8 × 6½ inches. Pages 47. Lines, 25 and 26 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good.

Complete.

Important topics on the science of dancing beginning from Bharataś Nātya Śāstra to Saṅgītaratnākara are dealt with in this. The author is Cillakūri Divākara Kavi. The work is dedicated to God Srī Rāma.

Name of the Scribe is—Cillakūri Ādinārāyaṇa.

Beginning :

క. శ్రీరామ నీదు కృతియై
సారంబగు భరతసార సంగ్రహము చమ
త్కారము తగ నొనరింపుదు
నా రూఢిగ సూరిజనము లౌరా యనఁగన్.

సీ. భరతము ధరలోనఁ బదియాఱు విధములై
విలసిల్లినందుఁ గోహళమతంబు
నందికేశ్వరి బాయు నందన నారద
ఫల్గున శుక్రుల భరతములును
యాజ్ఞవల్క్యయు గురుడల భరతాచార్యు
లరుదార జెప్పిన భరతములును
నమర సంగీత రత్నాకరమును పది
విధములు మఱి యాఱు విధములేను
తెలియజాలను బరిపాటిఁ దెలియగాను
నెరయు విధము లొక్కటిగాను నీదు కృపను
పద్యకావ్యం బొనర్తును హృద్యముగను
పరమ మునిజన సన్మాన గరుడ గమన.

సీ. అందు నాలుగు గతు లభినయంబులు హస్త
కరిలస ద్వాదశ ప్రాణములును
సరవిన సంయుత సంయుత నృత్యహా
స్తములు పాద వివిధ స్థానకములు
నెరయు శిరోభేద నేత్రభేదములు స
ర్వాంగాభినయ బాంధవాభినయము
లను రీతులమరు హస్తాధ్యాయ మఖిల ల
క్షణ లక్ష్యములతోను సరసముగను
భరతశాస్త్రి విశారదుల్ పండితులును
సుకవి వరులు దయా దృష్టిఁ జూచి యలర

తెలుఁగు గావింతు నిలను సుస్థిరముగాను
నవధరింపుము శ్రీరామ ! యఘువిరామ !

End :

సీ. దేశాక్షి మోహన దీప్త రామక్రియల్
పంజరంబున కైరి ప్రాణసఖులు
కాంభోజి ధన్యాసి కడు జెలంగు ముఖారి
రమణులు సహిని శ్రీరాగమునకు
ఘంటారవంబును కల్యాణి సౌరాష్ట్రి
నాటకు నింతులఁ నయము మీఱ
ఘూర్జ వంతువరాళి కొమరొప్ప మారువ
సతులు నిద్ధరిలో వసంతమునకు
నొకని కొకనికి సతులు ముఫ్ఫరు దలంప
నెఱిఁగి స్త్రీ పురుషార్థము లేర్పరించి
పాడ నేర్చిన వారె పో భాగ్యవంతు
లగుదు రిది రాగలక్షణం బబ్జనాభ !

ఉ. శ్రీయుత చిల్లకూరి కవి సింహదివాకర తారకాది నా
రాయణదాసు లక్షణ నరాగ్రణి ధీమణి భద్రవాచకా
ధ్యాయత కీర్తి వ్రాసె భరతార్థము సద్బుధులెంచ ధాత్రిలో
శ్రేయము మీఱఁగా వెలయు శ్రీరఘురాముని రక్షణంబునన్.

(వి-వి.)—

సమగ్రము. వ్రాతమంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

భరతముని నాట్యశాస్త్రము మొదలు సంగీత రత్నాకరము దాక గలుగు నాట్యశాస్త్ర గ్రంథముల సారము పద్యకావ్యముగాఁ గూర్పఁబడినది. చిల్లకూరి దివాకర కవి దీనికిఁ గర్త. ఈ పుస్తకమునకు చిల్లకూరి ఆదినారాయణ దాసు ప్రతి విలేఖకుఁడు. గ్రంథ మిది శ్రీరామాంకితము.

No. 2556. భరతసార సంగ్రహము.

BHARATASĀRA SAṄGRAHAMU.

Substance, paper. Size, $10\frac{1}{4} \times 7\frac{3}{8}$ inches. Pages, 79. Lines, 16 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు.

ఇందు హస్తాధ్యాయము మృదంగాధ్యాయము సమగ్రముగాఁ గలవు. చిల్లకూరి దివాకర కవియే దీనికిఁ గర్త.

పూర్వము వోలె.

No. 2557. భరతసార సంగ్రహము.

BHARATASĀRASAṄGRAHAMU.

Substance, paper. Size, 7¾ × 6 inches. Pages, 41. Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing good.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

ఆసమగ్రము. హాస్తాధ్యాయము మాత్ర మిందుఁ గలదు. వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వము వలె.

No. 2558. భరతసార సంగ్రహము.

BHARATASĀRA SAṄGRAHAMU.

Substance, paper Size, 7¾ × 6 inches. Pages 17. Lines, 19 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good.

Incomplete.

Same work as the above.

(వి.-వి.)—

అసమగ్రము, మృదంగాధ్యాయము మాత్రము గలదు. వ్రాఁత తిన్ననిది. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వము వలె.

No. 2559. రామాయణ కీర్తనలు.

RĀMĀYAṆA KĪRTANALU.

Substance, palm-leaf. Size, 13 × 1¼ inches. Pages 4. Lines, 7 on a page. Character, Telugu. Cond tion, injured. Appearnce, old. Mode of writing, not good.

Begins on fol. 13*a* of the Ms. described under D. No. 1738.

Complete.

Describes the story of Rāmāyaṇa. The name of the author is not known.

Beginning :

శ్రీరామ నిత్యము స్మృతుడౌట సత్యము॥
రామ రామ రామ రామ రామ యేల పల్కవా॥ 1
కౌసల్య నోమగా కలిగిన స్వామిగా 2
అందరికి హితవుగా... 3
.... 4
దినదినాల వృద్ధిగా దిక్కులం ప్రసిద్ధిగా 5

బాలులెల్ల గూడుకా బంతులాడ వేడుకా 6
తపసి వచ్చి వేడగా తమ్ముడు నీవు జోడుగా 7
.......................జాడలె 8
పలుకులెల్ల నమృతము పంచదార చిల్కగా 9
మీ వశిష్టు ్రోవలే మీకు దోడ గావలె 10
చూడ పండ్రెండేండ్లయా జోడు విలుకాండ్రయా 11
.... 12
మారీచు మాయలే మారు మడియ జాయలె 13
మౌని హర్షించెగా మరి మరి స్తుతించెగా 14

End :

విలుకొన్నవాడ వొయ్యాల ....
మిమ్ము దలచినా ఎన్ని మార్లు దలచినా॥ 113
ఎపుడు మిమ్ము జూతునో యిందుకేమి సేతునో॥ 114
ఎందాక దూరుదు యేను........ ...

(వి-వి.)—
సమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.
ఇందు రామాయణ కథ గేయరూపమున గలదు. కర్త పేరెఱుంగరాదు.
ఇందలి గ్రంథాంతరములను డి. సెం 1738 రున జూచునది.

No. 2560. మువ్వగోపాల పదములు.

MUVVAGŌPĀLA PADAMULU.

Substance, paper. Size, $13\frac{1}{2} \times 8\frac{3}{4}$ inches. Pages, 28. Lines, 35 on a page. Charater, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not good.

Incomplete.

This contains songs of erotic nature. A commentary is written on these songs by an unknown author, explaining the sentiments of the lovers and other sastric topics bearing on them.

Beginning :

యదుకుల కాంభోజి - ఝంప.

ఇట్టి గుణశాలికి ఈడెవరు ఘననీల
ఇది నీకు తగు సుశీల
అట్టె క్షీరాబ్ధిలో బుట్టలే దీ బాల
అయిన నిదియొక్క కమలా—గోపాల ఇట్టి॥
ఇరుగిల్లు పొరుగిల్లు ఇంతింతా నెఱుగునా
ఇంటి వాకిట నిలుచునా
పరసతులతో నలునా పలు దెఱచి నవ్వునా
పణతి యుంచుక యల్గునా
పరిహాసముగ నీవు పలుకగ నయినాను

వలపు నీ కగపడుతు నా
తరుణులకు పురుషు లే దైవమని నమ్మిన
తలపెన్నటికి మరచునా, ఈశాన,
కలనయిన వొరులను కన్నెత్తి చూచునా
గట్టిగా మాటాడు నా
పాలతి యత్త మామలు పోరుపెట్టినగాని
అలవారికిరి దాటునా
ఖలముచేసితరులు చాల దూరినగాని
శాంతగుణము వీడునా
సులభు డయి తనరూపు చూచి పొక్కెదనని
సుంత గర్వం బొందు నా; సుఖసదన,
కొలగాని వార్తలు కోర్కి నాలించు నా
గురు భక్తితో వదలునా
పరులవార్తల నింత పలుక నోరెత్తునా
పాపలేశం బెఱుగునా
వెకవకనై నీ కెదుట వేగముగ నడచునా
వర శీలమును మాను నా
సరసుడవు గోపాలసామి నిన్నెనసిన
జాడ చెలులకు దెలుపునా—యెపుడయిన.

ఈ నాయిక తన పురుషునియందే మనసుంచినదిగా నున్నది గనుక, స్వీయ, ఇందుకు లక్షణము. రసమంజరి. స్వామి న్యేవాను రక్తా స్వీయా. సురతమందు జాణకత్తెగా నున్నది గనుక ప్రగల్భ. ఇందు కుదాహరణము—రసమంజరి సురత కలాప కోవిదా ప్రగల్భా—పురుషుడే దైవమని నమ్మినదిగా చెప్పబడియున్నది గనుక ఈ నాయకుడు పతి యనదగు నిందు కుదాహరణము రసమంజరి. విధివ త్పరిగ్రాహక: పతి:. ఈ నాయిక లక్ష్మియని చెప్పుటయందు క్షీరాబ్ధిలో పుట్టలేదని సుంత తక్కువ చెప్పబడినందువల్లను న్యూనతా ప్రరూప్యకాలంకారమగును. ఇందు కుదాహరణము. అలంకార శాస్త్రము సాధ్వీయ మపరా లక్ష్మీరసుధాసాగరోదితా, రూపయౌవనాదులను ఉదాహరించుట శృంగార రసమందు ఆలంబన గుణ మనబడును. ఇందు కుదాహరణము. ఆలంబన గుణో రూప యౌవనాది రుదాహృతా.

End :

ఇప్పుడు ఈలాగుచేసి చాల మల్లెప్పటివలె గూడనేల
అప్పప్ప నీమాయ తెల్లను గోపాల ఒప్పగింప చాల
దేవకీబాల,

చప్పుడు నేయక నీపడకిల్లు నేచేర వచ్చితిగదరా
అప్పుడు దీపము లేకయున్న చేతులేల పట్టితివిరా
ఉప్పొంగుచును నీమోవియాని ముద్దులుంచ నేను వదరా

తెప్పన నీకుద్దుమోము ఆవలికి తిప్పుకొంటివేలరా
పోడిమిగా నీవు నాకురులనువివ్వి ఈడకొప్పు పెట్టగా
వాడుకగలవారివలెనే చీకటివేళ విరులు చుట్టగా
ఈడులేని నాలే తొడపిరుదులు నింప్పుగాను బట్టగా
వేడుకగా నిను కౌగలించబోతే వదలించుకొంటివిగా నీకిదిబాగ.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యముగలదు. గ్రంథపాతములు లేవు.

మువ్వ గోపాలపదములను శృంగార పదములు పెక్కు లిందు వ్రాయబడినవి. వానికి నాయికా నాయకులు రసభావములు మొదలగు శాస్త్రీయ విషయములు లక్షణోదాహరణ పూర్వకముగా నిందు వివరణమొకరో వ్రాసిరి

No. 2561. మువ్వ గోపాల పదములు.

MUVVA GŌPĀLA PADAMULU.

Substance, paper. Size, 13 × 8½ inches. Pages 92. Lines, 21 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair. There are some corrections here and there.

Complete.

Contains songs written by Kṣētraya is praise of Gōpālaswāmi worshipped at Muvva and also those written on Acyutavijaya Rāghava Naik of Tanjore, probably by the same author. From a stanza found in Āndhrakaumudi it is made out that poet Kṣētraya was a Contemporary of Acyutarāghunatha of Tanjore whose son is Vijayarāghava Naik. The author Kṣētraya was a resident of Muvva in Kistna district. But he lived for some time in the Northern districts and wrote songs on the Gods worshipped in those places and on the Kings.

Beginning :

అందగాడనామువులేరా, ఆదివరాహ, అ, ల్లందు
కైతె నెఱజాణవు ఆదివరాహ, అం ॥
మొప్పెవగలు చాలించు మొగవారు లేరో నీమ
లోన, న్నప్పగా బిలువుమనేవు ఆదివరాహ
*　　*　　*　　*
గోడెకాడవై మువ్వగోపాలునివలె నాతో
నోరాడజూచేవదేమయ్య ఆదివరాహ
ఈడులేని రతులనేలి యీయరాని బాసలిచ్చి
ఆడి తప్పకు దోసము, ఆదివరాహ
*　　*　　*　　*

తంజావూరి యచ్యుత విజయరాఘవనాయని విషయము.

కాంబోజి-త్రిపుట ౩౮

గజరాజగమన యీ కపటము నేనేమెఱుగ
విజయ రాఘవేంద్రుని వితములాయెనే॥ గజరాజ॥

*　　　*　　　*　　　*

భైరవి-త్రిపుట ౩౫

ఇటువంటివాడు రానేలె యీలాగైతే యేటి వేడుకతనమే
విటరాయడచ్యుత విజయరాఘువుడెంతో వెఱుచునమ్మ దానికి ఓ చెలియ॥ ఇటువంటి॥

End :

ఉసేని-ఆది ౧౩౧

చెల్లబోయెంత వేగమే తెల్లవారెకా
ఉల్లములో చాల వింతైయున్నది మువ్వగోపాల॥ చెల్లబో॥
ఇద్దఱ మిదివరదాక యెడబాసిన వెతదీర
కొద్దిగా నింతసేపైన ముద్దులాడుకొంటిమో
నిద్దమైన తమిదీఱ నెలతరమ్మని నీవు
ముద్దుబెట్టి నీమోవి నామోవిపై నున్నంతలో॥ చెల్లబో॥
చెలువుడ నీవు నేను వలరాజుచే జిక్కిన

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గలదు. గ్రంథపాఠములు లేవు. కొన్ని పాఠ సంస్కరణములు పెన్సిలుతో చేయబడినవి.

క్షేత్రయయను కవి రచియించిన మువ్వగోపాల పదములిందుఁగలవు. నడుమ చాల పదములు తంజావూరి యచ్యుత విజయరాఘవనాయనివారిపై రచియింపబడినవి కలవు ఆ పదములుగూడ క్షేత్రయ రచించినవిగావచ్చును. క్షేత్రయ రచించినదిగా నీ క్రింది పద్యము ఆంధ్ర కౌముదిలోఁ గలదు. "మువ్వ గోపాల భక్తేన క్షేత్రకవినా ఉక్తత్వాచ్చ" అని

క. తముఁ దామె వత్తు రర్థులు
క్రమమెఱిఁగిన దాతకడకు రమ్మన్నారా
కమలంబులున్న చోటికి
భ్రమరంబుల నచ్యుతేంద్ర రఘునాథనృపా॥

పై పద్యము క్షేత్రయకవి తంజావూరి యచ్యుత రఘునాథ భూపాలుల కాలమువాఁడని తెలుపుచున్నది. రఘునాథ భూపాలుని కొమారుఁడే విజయరాఘవ నాయకుఁడు. క్షేత్రయకవి కృష్ణా మండలమందలి మువ్వయను గ్రామమువాడని తెలియనగును. కాని యీతడు దక్షిణదేశమునఁ గొంతకాలము వసించి యక్కడి రాజులమీఁద, దేవతలమీఁద గేయముల గొన్నింటిని రచియించెను.

గ్రంథాంతమున నెనిమిది యాకులపై ఆంధ్రవ్యాకరణ విషయము గలదు.

No. 2562- మువ్వ గోపాల పదములు.

MUVVA GŌPĀLA PADAMULU.

Substance, paper. Size, 13¼ × 8 inches. Pages, 172. Lines, 24 on a page. Character, Telugu, Condition, injured. Appearance, old. Mode of writing, good.

Fol. 31 to 46 are left blank.

Incomplete.

Same work as that described under D. No. 2561.

(వి-వి.)—

ఆసమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులు లేవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

ఇందు 264 మువ్వ గోపాల పదములున్నవి. ఆ పదములు నెం 2561 రున వర్ణితమైనవే. కాని యిందుపదముల వ్రాఁతకుఁ బూర్వము, శృంగార నాయికా నాయకుల లక్షణములును, మువ్వ గోపాల పదముల (పదారంభములు చూపఁబడినవి) లోని నాయికా నాయకుల భేదములు తెలుప బడినవి.

ఇది నెం 2561 రున వర్ణితమే.

No. 2563. మృదంగ లక్షణము (సటీకము).

MṚDAṄGALAKṢAṆAMU (WITH MEANING).

Substance, palm-leaf. Size, 16½ × 1¼ inches. Pages 5. Lines, 7 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 8*b* of the Ms. described under D. No. 2538.

Incomplete.

Same work as that described under No. 13011 of the Sanskrit Descriptive Catalogue.

Beginning :

మద్దెలక్రమం—

శ్లో. పురా మురాసురోనామ దేవానామంతకో బలీ
వృత్రాసురస్తు బలవాన్ యుతాయుతబలోత్కటౌ ॥
సత్రయాగప్రవృత్తేతం గంగాతీరే మనోహరే ।
హిమవత్ప్రాంతకాంతారే మునిభిః కలితే వనే ॥
*   *   *   *
మహా ప్రళయకాలస్య తాండవస్య చ సన్నిధౌ ।
మృదంగం వాదయామాస మహానందీ లయానుగం ॥

టీక. పూర్వమందు మురాసురుడనేటి రాక్షసుడు గంగాతీరమందు మునీశ్వరులు సత్రయాగం చేస్తూండగాను దేవపతి మొదలయిన బ్రహ్మ విష్ణు మహేశ్వరులున్ను పురోడాశన నిమిత్తమై వస్తేను, ఆ దేవతలకు రాక్షసులకు యుద్ధమైతేను ఆ కాలమందు విష్ణువు మురాసురుని పట్టుకొని, కాళ్లు,

చేతులు, శిరస్సు మూడున్ను భేదించి వానిశిరస్సు రెండు కప్పులుచేసి రెండు పార్శ్వాలతీసి కట్టెను. వానిపాదాల చర్మములు తీసి వాళ్లు చేసి రెండు రంధ్రాలుచేసి కొట్టిమూసెను. వాని కడుపులోవున్న అన్నంతీసి బోనంగా చేసి ఆరు అంగుళాల ప్రమాణంగా యెడమ పార్శ్వంచేసి, కుడి పార్శ్వమందు చిట్టెమున్ను విభూతిన్ని అన్నమున్ను యీ మూడున్ను గూర్చి మర్ధనంచేసి ముఖమందు ఎనిమిది అంగుళ ప్రమాణం కరిణవేసి వాయించగా యెడమ పార్శ్వమందు ధిమిధిమా అనే శబ్దం పుట్టెను. కుడి పార్శ్వమందు ధ్వని పుట్టెను. అటువంటి మృదంగం తీసుకొని సంతోషం కలవాడై నందికేశ్వరునికి యిచ్చెను. ఆ నందికేశ్వరుడు ఆ మృదంగం తీసుకొని దీని స్వరూపం ఏమని అడిగితేను, ఓయి నందికేశ్వరుడా! ముర్రాసురునిదేహం దీనికి రెండు ముఖాలు. అది ఏది అంటేను, కంఠమున్ను పృష్ఠమున్ను, ముఖమందు ధ్వనిన్ని పృష్ఠమందు ధిమిధిమా యనే శబ్దం పుట్టెను. ఈ ప్రకారాన నాచేత చేయబడిన మృదంగం నీకు యిస్తిని. నీవు తీసుకొని దేవదేవ మహాదేవుండైన యీశ్వరునివద్ద వాయించుమని చెప్పితే ఆ నందికేశ్వరుడు ఆ మృదంగం తీసుకొని మహాప్రళయ కాలంతోడ వరుసమయ ? మందు వాయించెను. లయననుగుణముగా నటియింపగా వాయించెను ?

End :

ఖండజాతి—

శ్లో. వసంత తాళకర్తవ్యం జగణోమగణస్తథా ।
వసంతతాళానకు॥ ౨౨౨॥

శ్లో. నగణోమగణోవాపి భవేద్రాజ వినోదనే ॥
రాజవినోద తాళానకు॥ ౨౨౨॥

సంకీర్తనజాతి—

శ్లో. జయమంగళ సంజ్ఞాస్యాత్............ ।

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత మంచిది. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.
ఇది సంస్కృతము డి. నెం 13011 రున వర్ణితమయినదే.
ఇందలి గ్రంథాంతరమును డి. నెం 2538 రున జూచునది.

No. 2564. రాగతాళ చింతామణి.

RĀGATĀḶA CINTĀMAṆI.

Substance, paper. Size, 8½ × 6½ inches. Pages, 240. Lines, 21 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, very good.

Begins on fol. 1*a*. The other work herein is 123*a* Svararāga Sudhārasamu. Complete.

All the aspects of Rāga and Tāla described in Bharataś Nātya Śastra have been briefly dealt with in this. Gōvindamantri of Pōlūru is the author, and he wrote this work at the intance of Bussabhūpati of Kaṭṭamūru. The work is dedicated to God Śri Rāma

Beginning :

శ్రీ విద్యారమణామరేంద్రదివిజ శ్రీదాయి పాదాంబుజ
శ్రీవిద్యోగ జనాంతరంగ విహిత శ్రేయోనిదానైకనా

దావిర్భావ విలాసవేదలతికా దాంపత్య విభ్రాజితే
జోవృత్తిన్ మదిలో దలంతుఁ గమలాక్షున్ రామభూపాగ్రణిన్

* * * *

సీ. ఆంధ్రశాస్త్రిమొనర్చు నాదికవీంద్రులౌ
నన్నపాధర్యుల సన్నుతించి
కవిరాక్షసుని భీమ కవిచంద్రు నెర్రాఖ్య
సుకవీంద్రుఁ దిక్కన సోమయాజి
నభినవదండిఁ బోతామాత్య శ్రీనాథు
సోముని భాస్కరు సోమనార్యు
పెద్దార్యుఁ దిమ్మార్యుఁ బిన వీరనార్యుని
రామభద్రుఁ దెనాలి రామకవిని
మల్లనాభిఖ్యు ధూర్జటి మఱియు సుంక
సాలసింగార్యు వెంగార్యు సరసులయిన
ప్రాక్తనాంధ్ర కవీంద్రులఁ బ్రస్తుతించి
యాధునికులైన సుకవుల నభినుతింతు॥

గీ. భవవిరించి భరతపార్థ దత్తిలకోహ
లాంజనేయకుంభ జామరేంద్ర
నందిగుహమతంగ నారదశార్ఙ్గదే
వాది భరతవిదుల నాశ్రయింతు

* * * *

వ. ఇట్లభీష్ట దేవతావందనంబును, సుకవిజనాభినందనంబును, కుకవిజననిందనంబును గావించి యేనొక్క భరతశాస్త్రం బాంధ్రవచన రచనానుబంధ బంధుర ప్రబంధ రత్నంబుగా నొనర్పంబూని యున్న సమయంబున.

చ. అతులితకట్టమూరి కలశాంబుధికిం బరిపూర్ణచంద్రుడై
సుతను మనోభవుండు పరిశుద్ధ మహోన్నత పుణ్యమూర్తి స
న్నుత విభవాభిరాముడు వినూత్న మహాగుణ రత్నభూషణో
న్నతుఁడు చెలంగె భాగ్యనిధినా ధర బుస్సనృపాలు డెంతయున్.

క. శీతాద్రిసేతుమధ్య
ఖ్యాతాన్విత భోగభాగ్య గౌరవమమరన్
భూతలమేలుచు బుస్స
క్ష్మాతలపతి యొక్కనాడు సంతసమొసగన్॥

* * * *

గీ. నిరుపమాన దయారస వరకటాక్ష
వీక్షణంబుల నను జూచి వేడ్కననియె
విశదదరహాసను విలాసవిమలమృదుల
మధుర గంభీర తరవచో మహిమ దనర.

సీ. శ్రీరామ చరణాబ్జ సేవాధురీణయా
 ర్వేలవంశాంభోజ బాలసూర్య
సురుచిరాపస్తంభ సూత్రకౌండిన్యస
 గోత్ర పోలూరి సత్కులపవిత్ర
రామచంద్రాంబికా రమ్యగర్భాబ్ధియా
 మవతీంద్రయోబయా మాత్యపుత్ర
గోవిందసుకవీంద్ర గుణసాంద్ర సంగీత
 శాస్త్రిమాంధ్రోక్తి విస్తారముగను
పూర్వులెవ్వరుఁ జేయర పూర్వమిట్టి
భరతశాస్త్రంబు తెలిగింప ప్రౌఢవీవె
యవుదువటుగాన గాంధర్వమాకలించి
కబ్బమొనరింపు మొకటినీవబ్బురముగ.
గీ. సప్తసంతానములలోన శాశ్వతంబు
సత్కృతియకాన శ్రీరామచంద్రు పేర
పొంకమమరంగ బ్రతిపద్య మంకితముగ
చేయుమీకృతి చిరయశశ్శ్రీవహింప.

* * * *

సీ. సంగీతశాస్త్రంబు సర్వాంకషప్రజ
 గలిగియుఁ దొల్లిటి కవివరేణ్యు
లీభాలినాంధ్రోక్తి శోభితకావ్యంబు
 పచరించనదియొక్క భాగ్యమనియు
సకలగుణాఢ్యుఁడౌ సర్వజ్ఞుఁడైనట్టి
 రామభూపాలుఁడీ రమ్యకృతికి
నాయకరత్నమై నలువొందుటొకభాగ్య
 మిదిసేయసత్కీర్తి యొసఁగుటొక్క
భాగ్యమనియెంచి యిటువంటి భాగ్యగరిమ
దొరకెనిపుడని సంతోషపరవశమున
సాహసము చేసి భరతశాస్త్రంబు తెనుఁగు
కబ్బముగఁజేయ బూనితి నిబ్బరముగ.
గీ. శార్ఙ్గదేవాది భరతజ్ఞ జనులకైన
చాలదుస్సాధ్యమైన యీ శాస్త్రగరిమ
తెలియశక్యమె యైన నా తెలిసినంత
తెలియజేసెద నొక్కింత తేటగాఁగ.

* * * *

వ. ఇట్లు సభాజనప్రార్థనా పురస్సరంబుగా సేయఁబూనిన యక్కబ్బంబునకు రాగతాళ చింతా మణియను శుభనామంబు ఘటియించి ప్రతిపద్యనాయక రామనామాంకిత నిరవద్యపద్యాత్మకంబై

సహృదయ హృదయాహ్లాదకంబై యొప్పునట్లుగా సంగీతశాస్త్ర ప్రబంధరత్నంబు శ్రీ రామభద్ర కరుణాకటాక్ష వీక్షణాతిశయ సంప్రాప్త సారస్వత విశేషంబున రచియింప నుపక్రమించెద......

End :

క. నాలుగు ధృతమును లఘువును
మాలికగా పంచభూత మర్త్యాహ్వయమై
తాళమున మూడు మాత్రలు
కీలితముగ రామభూప కీర్తికలాపా.

Colophon :

ఇది శ్రీమద్రామ భద్రాంచిత కరుణాకటాక్ష వీక్షణా సంబ్ధ సారస్వత విచిత్ర పోలూరి పోబయనామపుత్త్ర సకలసజ్జన విధేయ గోవిందనామధేయ ప్రణీతంబైన రాగతాళ చింతామణియను సంగీత శాస్త్రీయ మహాప్రబంధంబున నానావిధ నాట్యలక్షణంబును, నటనటీమర్దలికా లక్షణంబును, చతుర్విధ వాద్య నిరూపణంబును, తాళమనువర్ణనంబును, తాళదశప్రాణ నిర్ణయంబును, చూళాది సప్త తాళ లక్షణంబును, చతుర్వింశత్యుత్తర శతాంధశుద్ధతాళ భేద నిరూపణంబులైన పంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పులంతగాలేవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

రాగతాళములగూర్చి నాట్యశాస్త్రమునగల విషయములెల్ల నిందు సంగ్రహింపఁబడినవి. పోలూరి గోవింద మంత్రి దీనికిఁగర్త. కట్టమూరి బుస్స భూపతి యీ గ్రంథ రచనమునఁ గవికి బ్రేరకుఁడు. ఈ గ్రంథము శ్రీ రామాంకితము.

ఇందలి గ్రంథాంతరము. 123 a స్వరరాగ సుధారసము.

No. 2565. రాగతాళ చింతామణి.

RĀGATĀḶA CINTĀMAṆI.

Substance, paper. Size, 12⅝ × 8⅜ inches. Pages, 181. Written, on one side. Lines, 22 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, not bad.

Begins on fol. 1-*a*. The other work herein is 181-*b* Abhinayadarpaṇamu.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము చాలఁగలదు. గ్రంథపాతములు చాలఁ గలవు.

పూర్వమువోలె.

ఇందలి గ్రంథాంతరము 181 b అభినయ దర్పణము.

No. 2566. రాగతాళ చింతామణి.

RĀGATĀḶA CINTĀMAṆI.

